రాజకీయ విలువలన్ని
రాలుతున్న ఆకులు
గుదిగుచ్చి వాటికిపుడు
కొడుతున్నరు మేకులు.

శిశిరంలో ప్రజాస్వామ్య
చింతల పరిభ్రమణం
మిన్నకుంటే వల్లకాదే
మార్పు వసంతాగమనం

-వేల్పుల నారాయణ
9440433475

చురక

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకోనున్న ప్రధాని మోడీ!!

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రెండు రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ రేపు (మంగళవారం) సికింద్రాబాద్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్‌లోని ప్రముఖ ఉజ్జయిని మహంకాళి ఆలయాన్ని మోడీ దర్శించుకోనున్నట్లు తెలుస్తోంది.మహంకాళి అమ్మవారి దర్శనం అనంతరం సంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం సంగారెడ్డిలో నిర్వహించే బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభకు హాజరవుతారు. కాగా, రెండు రోజుల పర్యటన నేపథ్యంలో ప్రధాని మోడీ ఇవాళ తెలంగాణకు వచ్చారు. ఇందులో భాగంగా సోమవారం ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. అనంతరం బీజేపీ ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో పాల్గొన్నారు. ఇవాళ రాత్రి ప్రధాని మోడీ రాజ్ భవన్‌లో బస చేయనున్నారు.

హైదరాబాద్ మంగళవారం 5-3-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:169 పేజీలు:6 వెల: రూ.1/-

తెలంగాణ లోని ఆదిలాబాద్ లో 56,000 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి

దేశ ప్రజల కుఅంకితం చేయడంతో పాటు శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి

హైదరాబాద్, మార్చి 4 :ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 56,000 కోట్ల రూపాయలకు పైగా విలువ కలిగిన అనేక అభివృద్ధి ప్రాజెక్టుల ను తెలంగాణ లోని ఆదిలాబాద్ లో ఈ రోజు న ప్రారంభించడం, దేశ ప్రజల కు అంకితం చేయడం లతో పాటు, శంకుస్థాపన కూడా జరిపారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఒక్క తెలంగాణ కే కాకుండా, యావత్తు దేశాని కి సంబంధించిన అభివృద్ధి ప్రధానమైన ప్రాజెక్టుల కు ఆదిలాబాద్ గడ్డ సాక్షి గా ఉందన్నారు. ఈ రోజు న 56,000 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన 30 కి పైగా అభివృద్ధి ప్రాజెక్టుల ను దేశ ప్రజల కు అంకితం చేయడం గాని, లేదా వాటి కి సంబంధించిన శంకుస్థాపనలు గాని ఈ రోజు న జరుగుతూ ఉండడమే దీనికి కారణం అని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల లో రాష్ట్రం లో శక్తి, పర్యావరణ వైపరీత్యపూర్వ కమైనటువంటి స్థిరాభివృద్ధి ప్రాజెక్టుల కు తోడు రహదారి సంధానం ప్రముఖం గా ఉన్న ప్రాజెక్టులు భాగం గా ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్రం.. ఈ రెండు దాదాపు గా పది సంవత్సరాల ను పూర్తి చేసుకొన్నాయి అని ప్రధాన మంత్రి చెప్పారు. రాష్ట్ర పౌరులు కన్న కలల ను పండించుకోవడం కోసం అవసరమైన అన్ని విధాల సహాయాన్ని ప్రభుత్వం సమకూర్చుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రోజు న సైతం 800 మెగావాట్ సామర్థ్యం కలిగినటువంటి ఎన్ టిపిసి రెండో యూనిటు ను ప్రారంభించడం జరిగింది; ఇది తెలంగాణ లో విద్యుచ్ఛక్తి ఉత్పాదన ను మరింత గా పెంచుతుంది అని ప్రధాన మంత్రి తెలిపారు. అంబారి – ఆదిలాబాద్ – పింపల్ ఖోటీ రైలు మార్గాల విద్యుతీకరణ పూర్తి అయిన సంగతి ని మరియు ఆదిలాబాద్, బేలా ఇంకా ములుగు లలో రెండు ప్రధానమైనటువంటి జాతీయ రాజమార్గ ప్రాజెక్టుల కు శంకుస్థాపన జరిగిన సంగతి ని కూడా ఆయన ప్రస్తావించారు. ఈ రోజు న చేపడుతున్న ఆధునిక రైలు ప్రాజెక్టులు మరియు రహదారి ప్రాజెక్టులు తెలంగాణ తో పాటు, యావత్తు ప్రాంతం యొక్క అభివృద్ధి కి జోరును అందిస్తాయి; అంతేకాదు, ప్రయాణాని కి పట్టే కాలాన్ని కూడా తగ్గిస్తాయి. పర్యటన రంగాని కి ప్రోత్సాహాన్ని ఇవ్వడం ద్వారా లెక్కలేనన్ని ఉద్యోగ అవకాశాల ను కల్పిస్తాయి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్రాల ను అభివృద్ధిప రచడం ద్వారా దేశాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకు పోవాలి అనేదే మంత్రం గా ఉంది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. ఒక చక్కని ఆర్థిక వ్యవస్థ ద్వారా దేశం పట్ల నమ్మకం వృద్ధి చెందుతుంది, మరి రాష్ట్రాలు పెట్టుబడిని అందుకోవడం వల్ల అది కూడా లాభపడుతాయి అని ఆయన అన్నారు. గడచిన మూడు నెలల కాలం లో 8.4 శాతం మేరకు వృద్ధి చెందిన ఒకే ఒక ప్రధాన ఆర్థిక వ్యవస్థ గా భారతదేశం ఉన్నందువల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థ యొక్క అధిక వృద్ధి రేటు ను గురించి ప్రపంచం లో పలు దేశాలు మాట్లాడుకొంటున్నాయి అని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. "ఈ విధమైన వేగం తో భారతదేశం ప్రపంచం లో మూడో అతి పెద్దదైనటువంటి ఆర్థిక వ్యవస్థ గా నిలువ కలుగుతుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. దీనికి అర్థం ఏమిటి అంటే, తెలంగాణ యొక్క ఆర్థిక వ్యవస్థ సైతం అధిక వృద్ధి ని నమోదు చేస్తుంది అనేదే అని ఆయన వివరించారు.

తెలంగాణ వంటి ప్రాంతాల పట్ల ఇంతకు ముందు నిర్లక్ష్యం జరిగిన విషయాన్ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, గడచిన 10 సంవత్సరాల లో పరిపాలన లో క్రొత్త పంథాల ను అనుసరించిన సంగతి ని ప్రముఖం గా ప్రకటించారు. గత పదేళ్ళ లో రాష్ట్రం యొక్క అభివృద్ధి కి అధికం గా కేటాయింపులు జరిగాయన్న విషయాన్ని గురించి ప్రధాన మంత్రి తెలియజేస్తూ, "మా దృష్టి లో అభివృద్ధి ని సాధించడం అంటే అది నిరుపేదల , దళితుల, ఆదివాసీల వెనుకబడిన వర్గాల మరియు నిరాదరణకు గురి అయిన వర్గాల ప్రజల కు అభివృద్ధి ఫలాల ను అందించడమే" అని ప్రధాన మంత్రి అన్నారు. 25 కోట్ల మంది కి పైగా ప్రజలు పేదరికం నుండి బయటకు వచ్చారు అని, మరి దీని కి గాను ఖ్యాతి ని పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకే ఇవ్వవలసి ఉంటుంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఆ తరహా ప్రచార ఉద్యమాల ను రాబోయే అయిదు సంవత్సరాల లో మరింత ఎక్కువ గా అమలు పరచడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గవర్నరు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, తెలంగాణ యొక్క ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి లతో పాటు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.విద్యుత్తు రంగానికి సంబంధించి దేశంలో పలు ప్రాజెక్టులను ప్రధాన మంత్రి ప్రారంభించి, దేశ ప్రజల కు అంకితం చేయడంతో పాటు శంకుస్థాపన చేశారు. ఎన్ టి పి సి కి చెందిన 800 మెగావాట్ల (యూనిట్-2) తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ను ప్రధాన మంత్రి తెలంగాణ లోని పెద్దపల్లి లో దేశ ప్రజల కు అంకితం చేశారు. అల్టా-సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే ఈ ప్రాజెక్టు 85 శాతం విద్యుత్తు ను తెలంగాణ కు సరఫరా చేస్తుంది. భారతదేశంలో అన్నిఎన్ టి పి సి విద్యుత్ కేంద్రాల లో అత్యధిక విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యాన్ని- సుమారు 42 శాతం సామర్థ్యాన్ని- ఈ ప్రాజెక్టు కలిగి ఉంటుంది. ఈ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేసింది కూడా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ యే.

ఝూర్ ఖండ్ లోని ఛత్రా లో గల ఉత్తర కరణ్ పురా సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులో 660 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ -2 ను కూడా ప్రధాన మంత్రి దేశ ప్రజల కు అంకితం చేశారు. సాంప్రదాయిక వాటర్ కూల్డ్ కండెన్సర్ లతో పోలిస్తే నీటి వినియోగాన్ని 1/3వ వంతు కు తగ్గించే ఎయర్ కూల్డ్ కండెన్సర్ (ఎసిసి) పరిజ్ఞానం తో రూపొందించినటువంటి దేశంలోకెల్లా తొలి సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఇది. ఈ ప్రాజెక్టు లో పనుల ను ప్రధాన మంత్రి జెండా ను చూపెట్టడం ద్వారా ప్రారంభించారు.

ప్రధాన మంత్రి రాజస్థాన్ లోని జైసల్మేర్ లో జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్ హెచ్ పిసి)కి చెందిన 380 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలర్ ప్రాజెక్టు ను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ఒక్క సంవత్సరం లో 792 మిలియన్ యూనిట్ల మేరకు కాలుష్య రహిత విద్యుత్తు ను ఉత్పత్తి చేయనుంది.

ప్రధాన మంత్రి ఉత్తర్ ప్రదేశ్ లోని జలౌన్ లో బుందేల్ ఖండ్ సౌర్ ఊర్జా లిమిటెడ్ (బిఎస్ యుఎల్) 1200 మెగావాట్ల సామర్థ్యం కలిగివుండే జలౌన్ అల్ట్రా మెగా రిన్యూవబుల్ ఎనర్జీ పవర్ పార్కు కు శంకుస్థాపన చేశారు. ఈ పార్కు ఏటా 2400 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ను ఉత్పత్తి చేయనుంది.

ఉత్తర్ ప్రదేశ్ లోని జలౌన్ లో, కాన్ పుర్ దేహాత్ లో సట్లజ్ జల్ విద్యుత్ నిగమ్ (ఎస్ జెవిఎన్) కు చెందిన మూడు సౌర విద్యుత్ ప్రాజెక్టులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ల మొత్తం సామర్థ్యం 200 మెగావాట్లు. ఈ ప్రాజెక్టుల కు శంకుస్థాపన ను కూడా గతంలో ప్రధాన మంత్రే చేశారు. ప్రధాన మంత్రి ఉత్తరాఖండ్ లోని ఉత్తర్ కాశీ లో నైత్వార్ మోరి జల విద్యుత్తు కేంద్రం తో పాటు అనుబంధ ట్రాన్స్ మిశన్ లైను ను కూడా ప్రారంభించారు. బిలాస్ పుర్, హిమాచల్ ప్రదేశ్ లోని బిలాస్ పుర్ లో, అసమ్ లోని ధుబ్రి లో రెండు ఎస్ జె వి ఎన్ సోలార్ ప్రాజెక్టులు రెండిటి కి, అలాగే హిమాచల్ ప్రదేశ్ లో 382 మెగావాట్ల సున్నీ డ్యామ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు కు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు.

ఉత్తర్ ప్రదేశ్ లోని లలిత్ పుర్ జిల్లా లో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగినటువంటి టియుఎస్ సిఒ కు చెందిన 600 మెగావాట్ల లలిత్ పుర్ సోలర్ పవర్ ప్రాజెక్టు కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు నుండి ఏడాది కి 1200 మిలియన్ యూనిట్ల కాలుష్య రహిత విద్యుత్తు ఉత్పాదన జరగాలని లక్ష్యం గా నిర్దేశించుకోవడం జరిగింది.

నవీకరణ యోగ్య శక్తి మాధ్యం లో 2500 మెగావాట్ల విద్యుత్తు ను తరలించడానికి ఉద్దేశించినటువంటి రిన్యూస్ కొప్పాళ్ -నరేంద్ర ట్రాన్స్ మిశన్ స్కీము ను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఈ అంతర్ రాష్ట్ర ప్రసార పథకం కర్ణాటక లోని కొప్పాళ్ జిల్లా లో ఉంది. విద్యుత్తు రంగానికి సంబంధించినటువంటి దామోదర్ వేలీ కార్పొరేశన్ మరియు ఇండిగ్రిడ్ లకు చెందిన ఇతర ప్రాజెక్టులను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు.

ప్రధాన మంత్రి ఈ పర్యటన లో విద్యుత్తు రంగం తో పాటు రహదారుల రంగానికి మరియు రైలు రంగానికి చెందిన ప్రాజెక్టులను కూడా ఈ సందర్శన లో భాగం గా చేపట్టడమైంది. నూతనం గా విద్యుతీకరించిన అంబారి – ఆదిలాబాద్ – పింపల్ ఖుటి రైలు మార్గాన్ని ప్రధాన మంత్రి దేశ ప్రజల కు అంకితం చేశారు. ఎన్ హెచ్ -353బి మరియు ఎన్ హెచ్ -163 ల ద్వారా తెలంగాణ ను మహారాష్ట్ర తో, తెలంగాణ ను ఛత్తీస్ గఢ్ తో కలిపే రెండు ప్రధానమైన జాతీయ రాజమార్గ ప్రాజెక్టుల కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

రాష్ట్ర అభివృద్ధికి మోడీ సహకరించాలి: రేవంత్ రెడ్డి

ఆదిలాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించడం మంచిదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అదే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో రేవంత్ రెడ్డి ప్రకటించారు. "గత ప్రభుత్వం ముందు చూపు లేకుండా కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. దానివల్ల మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ క్రమంలో దానిని ఏం చేయాలనేది అంతుపట్టడం లేదు. నిపుణుల సూచన ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మిస్తాం. దీని ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. దీనికోసం మీ సహకారం కావాలని" రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం ప్రధానమంత్రి పర్యటించిన నేపథ్యంలో.. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి ఆయన ముందు ఉంచారు.

ఇప్పటికే ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిఒకసారి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలించారు. అంతకుముందు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలించి, అధికారుల సమక్షంలో అక్కడి పరిస్థితిని వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాళేశ్వరం పరిస్థితి ఏంటి? లక్షల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఆ ఎత్తిపోతల పథకం వృథా నేనా? అలాంటప్పుడు ఆ పంట పొలాలకు నీరు ఎలా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టమైన సమాధానాలు రాలేదు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయి.. అన్నారం బ్యారేజ్ వద్ద ఇసుక మేటలు వేస్తోంది. సుందిళ్ల బ్యారేజీ సురక్షితం కాదని ప్రభుత్వం చెబుతోంది.ఇప్పటికే కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద నాలుగు నెలలు క్రాఫ్ హాలిడే ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నీటిపారుదల శాఖ అధికారులు కూడా అవే సంకేతాలు ఇచ్చారు. మరోవైపు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నాశనం చేస్తున్నదని మండిపడుతోంది. ఇలాంటి క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి ముందు ఒక సంచలన ప్రకటన చేశారు.దానికి ప్రధానమంత్రి ఎస్ అని చెప్పలేదు. అలాగని నో అని కూడా అనలేదు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్నప్పుడు తుమ్మిడిహట్టి వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. కానీ ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయింది. భారత రాష్ట్ర సమితి

అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రతిపాదించిన తుమ్మిడి హట్టి దగ్గర కాకుండా భూపాలపల్లి జిల్లా పరిధిలో మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించింది. సరిగ్గా గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగి పోయాయి. ఆ తర్వాత అన్నారం బ్యారేజ్ లో ఇసుక మేటలు వేసింది. అయితే వీటిని పరిశీలించిన కేంద్ర అధికారులు, రాష్ట్ర అధికారులు రకరకాల ప్రకటనలు చేస్తున్నారు. ఎత్తిపోతల పథకం పనికిరాదని తేల్చేస్తున్నారు. అందువల్లే వీటికి మరమ్మతులు నిర్వహించే కంటే.. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించడం మంచిదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అదే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో రేవంత్ రెడ్డి ప్రకటించారు. మరి దీనికి కేంద్రం సహకరిస్తుందా? లేదా? అనేది తేలాల్సి ఉంది.

కాంగ్రెస్ నేతలు వాళ్లల్లో వాళ్లే కొట్టుకుంటున్నారు.. రాబోయే కాలం బీఆర్ఎస్‌దే : కేసీఆర్

హైదరాబాద్, మార్చి 4 :రాబోయే కాలం బీఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అలాగే, అభ్యర్థుల ఎంపికపై నేతల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. కరీంనగర్‌కు వినోద్‌కుమార్, పెద్దపల్లి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నామ నాగేశ్వరరావు, మహబూబాబాద్ అభ్యర్థిగా మాలోత్ కవిత పేర్లను కేసీఆర్ ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతలంతా కలిసికట్టుగా పని చేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విసుగు ప్రారంభమైందని.. కాంగ్రెస్ నేతలు వాళ్లల్లో వాళ్లే కొట్టుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, ఆరోపణలు ప్రారంభమయ్యాయన్నారు. రాబోయే కాలం మనదేనని శ్రేణులకు తెలిపారు. ఈ నెల 12న కరీంనగర్ లో సభ నిర్వహించనున్నట్లు తెలిపిన కేసీఆర్.. ఆ తర్వాత ఖమ్మంలోనూ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

తెలంగాణ డీఎస్సీ.. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

-రాత్రి 12 గంటల తర్వాత ఆన్‌లైన్ అప్లికేషన్లు షురూ

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి సంబంధించిన డీఎస్సీ దరఖాస్తుల ప్రక్రియ మరికొన్ని గంటల్లో ప్రారంభం కానున్నది. సోమవారం రాత్రి 12 గంటల తర్వాత ఆన్‌లైన్ అప్లికేషన్లు షురూ అవనున్నాయి. ఏప్రిల్ 3 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నది. మొత్తం 11,062 పోస్టులకు భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ఏ జిల్లాలో ఎన్ని పోస్టులు ఉన్నాయనే విషయాన్ని విద్యాశాఖ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా జిల్లాల వారీగా ఏ సబ్జెక్టుకు ఎన్ని ఖాళీల వివరాలు, ఖాళీలకు సంబంధించిన రోస్టర్‌ను తాజాగా విడుదల చేసింది. సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. అయితే కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించే (సీబీటీ) ఈ పరీక్షల తేదీలను ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే ప్రకటిస్తామని అందులో పేర్కొన్నది.

అర్హతలు.. నిబంధనలు

– సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు కేవలం డీఎడ్ పూర్తిచేసినవారే అర్హులు. బీఎడ్ వారు పోటీపడేఅవకాశంలేదు.

–స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు (ఎస్ఏ) పోస్టులకు సంబంధిత మెథడ్‌లో బీఎడ్ పూర్తిచేసినవారు అర్హులు. నాలుగేండ్ల బీఎడ్ పూర్తిచేసినవారు సైతం పోటీపడొచ్చు.

–ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసేవారు ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. దీంతోపాటు, యూజీ డీపీఈడీ కోర్సు పూర్తిచేసి ఉండాలి. డిగ్రీ పూర్తిచేసినవారు.. బీపీఈడీ కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి.

–బీఎడ్, డీఎడ్ చివరి సంవత్సరం/చివరి సెమిస్టర్ పరీక్షలు రాసినవారు కూడా దరఖాస్తులు సమర్పించవచ్చు.

–అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితికి కటాఫ్ తేదీగా 1-7-23ను నిర్ణయించారు. ఈ తేదీలోగా 46 సంవత్సరాలు గలవారై ఉండాలి. కనిష్ఠ వయోపరిమితి 18 ఏండ్లుగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు 5, మాజీ సైనికులకు 3, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 5, దివ్యాంగులకు 10 ఏండ్ల సడలింపు వర్తిస్తుంది.

– తెలంగాణ, ఏపీ టెట్, లేదా సెంట్రల్ టెట్ (సీటెట్)లో క్వాలిఫై అయి ఉండాలి.

–గతంలో ఏజెన్సీ పోస్టుల్లో 100 శాతం గిరిజనులకే కేటాయించగా, ఈ నిబంధనను తాజాగా ఎత్తివేశారు. అంతా పోటీపడొచ్చు.

–ఎస్టీ రిజర్వేషన్ గతంలో 6 శాతం ఉండగా, పెంచిన 10 శాతాన్నే వర్తింపజేస్తారు.

– గతంలో లోకల్, ఓపెన్ కోటా రిజర్వేషన్ 80:20 పద్ధతిలో ఉండగా, తాజాగా 95:5 రేషియోను అమలుచేస్తారు.

– అభ్యర్థుల స్థానికతను నిర్ధారించేందుకు గతంలో 4-10 తరగతుల చదువును పరిగణనలోకి తీసుకోగా, తాజాగా 1-7 తరగతులను లెక్కలోకి తీసుకుంటారు.

–జీవో-3 ప్రకారం మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలుచేస్తారు. మూడు పోస్టులుంటే ఒక పోస్టును మహిళతో భర్తీ చేస్తారు.

నాలాల అభివృద్ధికి నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్, మార్చి 4 :రానున్న వర్షాకాలంలో ముంపు సమస్యలను నివారించే దిశగా నాలాల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్లతో కలిసి వినతిపత్రాన్ని అందించి.. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను వివరించి నిధులు కేటాయించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ముంపు సమస్యలను పరిష్కరించే దిశగా ఇప్పటికే నాలాల అభివృద్ధి పనులు చేపట్టామని.. వాటిని పూర్తి చేసేందుకు తగిన నిధులను కేటాయించాలన్నారు. అలాగే కాలనీలు, బస్తీలలోని నాలాలను అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలన్నారు. నియోజకవర్గం పరిధిలో పెండింగ్‌లో ఉన్న శ్మశానవాటికలు, పార్కుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు.

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా పనులు చేయాలని లేకుంటే ముంపు సమస్యలు ప్రజలు ఇబ్బందులు పడే అవకాశముందని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్, సబీహాబేగం, పగుడాల శిరీషాబాబూరావు, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, పగుడాల బాబూరావు తదితరులు ఉన్నారు.

నేటి కందం- నేటికి అందం

భావుకతకు మరికొంచెము
సేవాతత్వమును గలిపి క్షేమంకరమౌ
దీవెనగా భారతమున
నావిర్భావమ్ము నొందె నస్సామ్ రైఫిల్స్
(5-3-1878 అస్సామ్ రైఫిల్స్ పునర్వ్యవస్థీకరణ)

-రాధశ్రీ
సెల్:9494481210

శ్రామికవర్గాల భద్రతే ఆరోగ్య, అభివృద్ధికి దారులు

(04 – 10 మార్చి "జాతీయ భద్రతా వారోత్సవాలు/దినోత్సవాలు" సందర్భంగా)

'జీవితం అమూల్యమైంది, అనుక్షణం భద్రతా స్పృహను కలిగి ఉందాం' అనే నినాదాన్ని నిత్యం మనసం చేసుకుంటూ సురక్ష కవచాలు ధరించి జీవనయానం చేద్దాం. భోపాల్ గ్యాస్ దుర్ఘటన, పరిశ్రమల్లో విషవాయువులు లీక్ కావడం, రైలు పట్టాలు తప్పడం, విమానాలు కుప్పకూలడం, బస్సు ప్రమాదాలు ఎదురుకావడం లాంటివి భద్రత లోపాలను వేలెత్తి చూపుతున్నాయి. రోడ్డు ప్రయాణాలు, రైలు ప్రయాణాలు, విమానయానాలు, పని క్షేత్రంలో జాగ్రత్తలు, ఆరోగ్య సంరక్షణ చర్యలు, పర్యావరణ పరిరక్షణ అడుగులు లాంటి సందర్భాల్లో భద్రతా చర్యలు తీసుకోవడం ప్రభుత్వాల, యాజమాన్యాల కనీస బాధ్యత. ఇసుమంత నిర్లక్ష్యం లేదా అశ్రద్ధ కూడా ప్రాణాపాయం ముంగిట నిలుపుతుందని గత అనుభవాలు తెలుపుతున్నాయి.

భారత జాతీయ భద్రత మండలి వ్యవస్థాపక దినం (04 మార్చి):

మానవ జీవన విలువలు తెలుసుకుంటూ భద్రత చర్యలు తీసుకోవలసినే కనీస అవగాహనలను కలిగించుటకు ప్రతి ఏట 04 మార్చి రోజున దేశవ్యాప్తంగా "జాతీయ భద్రతా దినం(నేషనల్ సేఫ్టీ డే)" నిర్వహించుటతో పాటు మార్చి 04 – 10 వరకు "జాతీయ భద్రతా వారోత్సవాలు(నేషనల్ సేఫ్టీ వీక్)" పాటించుట ఆనవాయితీగా మారింది. రోడ్డు, కార్యాలయ, పని క్షేత్రాల్లో భద్రత అవసరాన్ని సామాన్య జనులకు వివరించడానికి జాతీయ భద్రతా దినోత్సవం/వారోత్సవాలు నిర్వహించుట అనివార్యమైంది. భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖ 04 మార్చి 1966న ఏర్పాటైన 'భారత జాతీయ భద్రతా మండలి (నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా)' సందర్భానికి గుర్తుగా 1972 నుంచి ప్రతి ఏట 04 మార్చిన జాతీయ భద్రత దినం పాటించుట జరుగుతోంది.

జాతీయ భద్రతా దినం–2024 నినాదం:

జాతీయ భద్రతా దినం–2024 నినాదంగా "రోడ్డు భద్రతా హీరో కావాలి (బి ఏ రోడ్ సేఫ్టీ హీరో)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. జాతీయ భద్రత దినం/వారం వేదికగా గత ఏడాదిగా భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ (సేఫ్టీ, హెల్త్, ఎన్విరాన్‌మెంట్ = యస్‌హెచ్‌ఈ) ఉద్యమాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేశారు. దేశవ్యాప్తంగా విస్తరించిన పరిశ్రమల్లో కార్మికుల సురక్ష, కంపెనీల్లో ఉద్యోగుల ఆరోగ్యకర వాతావరణం, ప్రయాణ వ్యవస్థల్లో యాజమాన్యాల భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవడాన్ని తప్పనిసరి చేయుటకు ప్రభుత్వాలు, యాజమాన్యాలు, ఉద్యోగులు నడుం బిగించాలి. భద్రత పట్ల పాఠశాల విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు సంపూర్ణ అవగాహన, భద్రత సంస్కృతిని పెంపొందించుట సమాజంలోని విజ్ఞుల కనీస బాధ్యత అని మరువరాదు. భద్రత ప్రాధాన్యతతో పాటు సేఫ్టీ ప్రోటోకాల్స్ పట్ల విద్యార్థులకు పలు రకాలైన పోటీలు, నిపుణులతో ఉపన్యాసాలు, సదస్సులు, చర్చలు, నినాదాలు, కరపత్రాలు, అత్యవసర భద్రత డ్రిల్స్, రేడియో/టీవీ/ప్రింట్/సోషల్ మీడియా కార్యక్రమాలు లాంటివి నిర్వహించుట సముచితంగా ఉంటుంది.

భద్రత చర్యల్లో అలసత్వం ప్రాణాంతమని, స్వల్ప చర్యలు సకల జనులకు సంక్షేమదాయకమని గుర్తుంచుకోవాలి. భద్రతా లోపాల ఫలితంగా జరిగిన దుర్ఘటనలు మనకు గుణపాఠం కావాలి, సురక్ష ప్రాముఖ్యతను గుర్తు చేయాలి. సురక్షిత జీవితాలకు వ్యక్తిగత/వ్యవస్థాగత/ప్రభుత్వాలు చురుకైన పాత్రలను పోషించాలి. తెలుసుకోవడం కనీస బాధ్యతని, అజ్ఞానం క్షంతవ్యం కాదని తెలుసుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

రాష్ట్రాన్ని తాకట్టాంధ్రప్రదేశ్‌గా మార్చిన సీఎం జగన్

–ఏకంగా రాష్ట్ర సచివాలయాన్నే తాకట్టు పెట్టిన ఘనుడు

– ప్రజలపై లక్షల కోట్ల భారం మోపాడు

– మండిపడ్డ మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీ సచివాలయం తాకట్టుపై చీ(ట్విట్టర్) వేదికగా మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న మొన్నటి వరకు ప్రభుత్వ భవనాలు తాకట్టు పెట్టేశారని... ఇప్పుడు ఏకంగా రాష్ట్ర సచివాలయాన్నే తాకట్టు పెట్టారని మండిపడ్డారు. అప్పుల ఊబిలో మునిగిపోయిన శ్రీలంక కూడా తమ పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టలేదని కానీ ఇది ఒక జగనన్నకు మాత్రమే సాధ్యమనేలా అన్నింటిని తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ జగన్‌కు ఇంకో అవకాశం ఇస్తే శ్రీహరికోట, సాగర్ డ్యాం, శ్రీశైలం డ్యాం, పోలవరం డ్యాంలను కూడా తాకట్టు పెట్టేస్తారేమో అని ఆరోపించారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెరలేపి... రాష్ట్రాన్ని ఒక్క రాజధాని కూడా లేకుండా చేసి.. చివరకి ఉన్న రాజధానిలోని రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టేశారని మండిపడారు. నిన్న విశాఖలో 13 ప్రభుత్వ భవనాలు, కాలేజీలు తాకట్టుపెట్టి రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చారని ధ్వజవెంత్తారు. మద్య షాపులను తాకట్టుపెట్టి రూ.48 వేల కోట్లు అప్పు తెచ్చారన్నారు. ఖీఁః ఆస్తులు తాకట్టు పెట్టి రూ.7 వేల కోట్లు అప్పు చేశారు కానీ రోడ్లు ఎందుకు వేయలేదని నిలదీశారు.

ప్రజలపై లక్షల కోట్ల భారం

టిడ్కో ఇళ్లు తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. ఆ టిడ్కో ఇళ్లు కూడా సరిగా పూర్తి చేయలేదని... చెత్త పన్నుతో సహా రకరకాల పన్నులతో రూ.లక్షల కోట్లు ప్రజలపై బాదారని విరుచుకుపడ్డారు. ఇలా ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఇప్పటికే ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారని మండిపడ్డారు. ఇప్పుడు మరో రూ.370 కోట్ల అప్పు కోసం రాష్ట్ర సచివాలయ సముదాయాన్ని ఊఆఈఅ బ్యాంకుకు తాకట్టు పెట్టి రాష్ట్ర ప్రతిష్ఠ మంటకలిపారని అన్నారు. ఈ 58 నెలల కాలంలో రూ.12 లక్షల కోట్లు అప్పు తెచ్చి ఏం చేశారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలకు రూ.2 లక్షల కోట్లు పోగా మిగిలిన లక్షల కోట్లు ఏమయ్యాయని నిలదీశారు. రేపు మన ప్రైవేటు ఆస్తుల్ని, భూముల్ని తాకట్టుపెట్టి లక్షల కోట్లు అప్పు తెచ్చుకొని లూటీ చేసే ప్రమాదం కూడా పొంచి ఉందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ ప్రభుత్వ అరాచకాలపై ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ రాష్ట్రాన్ని తాకట్టాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఈ అరాచక ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

వరంగల్ జిల్లాలో గులాబీ పార్టీకి మరో భారీ షాక్ బీజేపీలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్న ఆరూరి రమేష్ ...

వరంగల్ మార్చ్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వరంగల్ జిల్లాలో గులాబీ పార్టీకి మరో భారీ షాక్ తలిగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీకి, తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. పార్టీకి రాజీనామా చేసి బీజేపీలోకి వెళ్లేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం బీజేపీ అగ్ర నేతలు ఆయనను కలిసినట్లు సమాచారం. అయితే రమేష్ పార్టీ మారుతుండటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేసీఆర్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టే అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా తనకు పార్టీలో సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అనుచరుల దగ్గర రమేష్ చెప్పి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు అనుచరులు కూడా పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారు.

బుజ్జగింపులు ఫలించేనా..?

అయితే ఆరూరి రమేష్‌తో బీఆర్ఎస్ అగ్ర నేతలు బుజ్జగించేందుకు ప్రయత్నిస్తున్నారు. మొదట ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రమేష్‌ను బుజ్జగించే బాధ్యతలను అధిష్ఠానం అప్పగించింది. కానీ ఆయనని బుజ్జగించేందుకు కడియం అంగీకరించలేదు. దీంతో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను బీఆర్ఎస్ అధిష్ఠానం రంగంలోకి దించింది. ఆరూరి రమేష్‌ను పార్టీ మారకుండా బస్వరాజు బుజ్జగిస్తున్నారు. అయితే రమేష్ పార్టీ మారేందుకే సిద్ధమైనట్లు తెలుస్తోంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నుంచి వరంగల్ ఎంపీ స్థానానికి ఆయన పోటీకి దిగే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరేందుకు 15మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సిద్ధమైన విషయం తెలిసిందే. రమేష్ కూడా పార్టీ మారుతుండటంతో వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కకావికలం అవుతోంది. వలసలు ఇలాగే కొనసాగితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గడ్డు పరిస్థితులు ఎదు ర్కొనే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఒక్క నెలలోనే 67 లక్షల వాట్సప్ అకౌంట్లను నిషేధించిన మెటా

న్యూ ఢిల్లీ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మెటా తీసుకున్న ఓ నిర్ణయం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఒక్క నెలలోనే 67 లక్షల వాట్సప్ అకౌంట్లను మెటా నిషేధించింది. దేశంలో 500 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు కలిగిన మెటా అత్యంత ప్రజాదరణ కలిగిన మెసేజింగ్ ప్లాట్‌ఫాంగా పేరుపొందింది. అయితే 2021 ఐటీ రూల్స్‌ని పాటించలేదనే కారణంతో వాట్సప్ అకౌంట్లను తొలగించాలని మెటా నిర్ణయించింది. ఇందులో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు 67 లక్షలకుపైగా అకౌంట్లను నిషేధించింది. వీటిలో 13 లక్షల అకౌంట్ యూజర్లకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే తొలగించింది. నిషేధం తరువాత అదే నెలలో మెటా 14,828 ఫిర్యాదులను అందుకుంది. ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకౌంట్లు తొలగించారనే కారణంతో వచ్చిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని అధికారులు తెలిపారు. వాట్సప్‌ని దుర్వినియోగం చేసే అకౌంట్లను నిషేధించినట్లు ఆ సంస్థ చెబుతోంది. భారత్ సోషల్ మీడియా వినియోగదారులకు సాధికారత కల్పించే ప్రయత్నంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రీవెన్స్ అప్పీలేట్ కమిటీ(ఉంఅ)ని ప్రారంభించింది. ఇది కంటెంట్, ఇతర సమస్యలకు సంబంధించి వినియోగదారుల సమస్యలను పరిశీలిస్తుంది .కొత్తగా ఏర్పాటైన ప్యానెల్, బిగ్ టెక్ కంపెనీల సాయంతో దేశంలోని డిజిటల్ చట్టాలను పటిష్టం చేసేందుకు యూజర్ల ఫిర్యాదులను పరిశీలిస్తుంది. చిష్టజీబిబంజూజూ తన అధికారిక ప్రకటనలో.. ''వాట్సప్ దుర్వినియోగాన్ని నిరోధించడం, ఎదుర్కోవడానికి ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ సేవలని అందిస్తోంది. భద్రతా ఫీచర్‌లు, నియంత్రణల కోసం.. ఇంజినీర్లు, డేటా సైంటిస్టులు, విశ్లేషకుల బృందం పని చేస్తోంది. భద్రతాపరమైన కారణాల రీత్యా లక్షల సంఖ్యలో అకౌంట్లను నిషేధించాం" అని పేర్కొంది.

సతీష్ రెడ్డిని సత్కరించిన వైకాపా నాయకులు

అమరావతి, మార్చి 4: సతీష్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపా పార్టీ తీర్థం పుచ్చుకున్న అనంతరం వేంపల్లికి చేరుకున్న రెండో రోజు ఆయనను పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జెసిఎస్ ఇన్చార్జులు, పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణలు ఆయనను సోమవారం ఆయన నివా సంలో కలిసి దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 40సంవత్సరాల పాటు వైఎస్ కుటుంబంతో పోటీకి తలబడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుండి వైకాపా పార్టీలోకి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, సంపత్, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్లో 'రైడ్ టు సేఫ్టీ' ర్యాలీని ప్రారంభించిన ఐసిఐసిఐ లాంబార్డ్

–రహదారి భద్రతా చర్యలపై అవగాహన కల్పించడం లక్ష్యం

–పిల్లలు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లను పంపిణీ

హైదరాబాద్, మార్చి 04 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఐసిఐసిఐ లాంబార్డ్ తన సిఎస్ఆర్ కార్యక్రమం కింద హైదరాబాద్లో 'రైడ్ టు సేఫ్టీ' ర్యాలీని నిర్వహించింది. ముఖ్య అతిథి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్.. ఎం భగవత, రైల్వేలు మరియు రహదారి భద్రత, తెలంగాణ, ఐసీఐసీఐ లాంబార్డ్ సీనియర్ మేనేజ్మెంట్ బృందంతో కలిసి ద్విచక్ర వాహనదారులకు రోడ్డు–భద్రతా చర్యలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐసిఐసిఐ లాంబార్డ్ నిర్వహించిన ర్యాలీ లో దాదాపు 500+ మంది పిల్లలు, సమీపంలోని పాఠశాల నుండి వారి తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు. ఈవెంట్ సందర్భంగా, పాల్గొన్నవారికి ఎంఎ గుర్తు ఉన్న హెల్మెట్లను అందించారు మరియు ప్రాథమిక భద్రతా నియమాలకు కట్టుబడి ఉండటం, ముఖ్యంగా రైడింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు. ఐసిఐసిఐ లాంబార్డ్ రహదారి భద్రతను ప్రోత్సహించడానికి రెండు– కోణాల వ్యూహాన్ని అనుసరించింది. అందులో మొదటిది, తల్లిదండ్రులు మరియు పిల్లలలో ప్రవర్తనా మార్పులను ప్రేరేపించడం ద్వారా ప్రత్యక్ష పరిచయ కార్యక్రమాల ద్వారా మరియు రెండవది, పిల్లలకు నిర్దిష్ట ఎంఎ గుర్తు ఉన్న హెల్మెట్లను పంపిణీ చేయడం ద్వారా, సెప్టెంబరు 2015లో ఈ కార్యక్రమం ప్రారంభించినప్పటి నుండి, చిన్న వయస్సు నుండి ప్రాణాలను రక్షించే రహదారి భద్రతా నిబంధనలు మరియు మోటారు భీమా యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ద్వారా కంపెనీ సుమారు 600,000 మంది జీవితాలను ప్రభావితం చేసింది. ఐసిఐసిఐ లాంబార్డ్ 297,000 ఎంఎ మార్క్ హెల్మెట్లను పిల్లలకు పంపిణీ చేసింది. ఈ సంవత్సరం, వారు భారతదేశం అంతటా 150,000+ హెల్మెట్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, ఇది రహదారి భద్రతను ప్రోత్సహించడంలో వారి నిబద్ధతలో మరో మైలురాయిని సూచిస్తుంది.

చిన్నారుల్లో స్కార్టులెట్ జ్వరం..లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: చిన్నారుల్లో స్కార్టులెట్ జ్వరం ఆందోళన కలిగిస్తోందని షాపూర్‌నగర్ పీహెచ్‌సీ ఇన్‌చార్జ్ డాక్టర్ నవనీత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రికి వచ్చే చిన్నారుల్లో ప్రతీ 20 మందిలో 10, 12 మంది స్కార్టులెట్ జ్వరంతో బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా సంవత్సరం నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న బాల, బాలికలకు ఈ జ్వరం వ్యాపిస్తోందని తెలిపారు. ఈ జ్వరం ఉన్న వారు పాఠశాలలో తుమ్మినా, దగ్గినా ప్రక్క వారికి వ్యాపిస్తుందని తెలిపారు. 102 డిగ్రీలతో జ్వరం రావడం, అకస్మాత్‌గా గొంతు నొప్పి, తలనొప్పి, వికారం, వాంతులు రావడం జరుగుతుంది. ఇదే కాక కడుపు నొప్పి, శరీరంపై దద్దుర్లు, నాలుక ఎర్రగా మారడం, గొంతు, నాలుకపై తెల్లనిపూత రావడం, ట్రాన్సిల్స్ ఎరుపురంగులో పెద్దవిగా కనిపిస్తాయి. ఈ వ్యాధి లక్షణాలు ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

'భాషావిభూషణ' డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ
'మట్టిబండి' తృతీయ ముద్రణ
ఆవిష్కరణోత్సవం

వేదిక : పద్మావతి కళావేదిక, శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం బృందావన్ గార్డెన్స్, గుంటూరు
సమయం : ది.10-03-2024, ఆదివారం ఉదయం 10 గం.లకు

సభాధ్యక్షులు : డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు
ప్రముఖ నాటక రచయిత, దర్శకుడు, విమర్శకుడు
జ్యోతి ప్రజ్వలన : శ్రీ చిటిపోతు మస్తానయ్య
ఆలయ కమిటి అధ్యక్షులు
గ్రంథావిష్కరణ : శ్రీ గుళ్ళపల్లి సుబ్బారావు
ముఖ్య అతిథి : డాక్టర్ నాళేశ్వరం శంకరం
కేంద్ర సాహిత్య అకాడమీ సలహా సంఘ సభ్యులు
ఆత్మీయ అతిథి : శ్రీ వల్లూరి శివప్రసాద్
కేంద్ర సాహిత్య అకాడమీ సలహా సంఘ సభ్యులు
పుస్తక సమీక్ష : శ్రీమతి పింగళి భాగ్యలక్ష్మి
సభా నిర్వహణ : డాక్టర్ వెన్నిసెట్టి సింగారావు

అందరూ ఆహ్వానితులే
ఆహ్వానించువారు
డాక్టర్ జేక్కంపూడి సీతారామారావు
అధ్యక్షులు, ఎన్.జి. రంగ ఫౌండేషన్ - గుంటూరు

జీహెచ్ఎంసీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు ఔట్..

–విధులకు రావొద్దని కమిషనర్ ఆదేశాలు

–ఎన్నికల అనంతరం మరికొందరికి ఉద్వాసన

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఉద్యోగ విరమణ చేసినా విధుల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులను జీహెచ్ఎంసీ నుంచి తొలగించారు. మార్చి 1వ తేదీ నుంచి విధులకు రావొద్దని కమిషనర్ రోనాల్డ్ రోస్(ఆదేశాలు జారీ చేశారు. దీంతో 40 మందికిపైగా రాజీనామా చేశారు. విరమణ చేసిన ఉద్యోగులు వివిధ విభాగాల్లో కొనసాగుతుండడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో పలు విభాగాల్లో అధికారులనూ తొలగించారు. సర్కారు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీలో రిటైర్డ్ అయి విధుల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులు 45 మంది ఉన్నారని కమిషనర్ నివేదిక పంపారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలోనూ రిటైర్ ఉద్యోగుల కొనసాగింపుపై పాలకమండలి సభ్యులు అభ్యంతరం తెలిపారు. దీనిపై స్పందించిన కమిషనర్ 45 మందిని తొలగిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలోనే రోనాల్డ్‌రోస్ కీలక నిర్ణయం తీసుకునారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కొందరు అధికారులు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతారని ఓ ఉన్నతాధికారి తెలిపారు.

టెట్, టీఆర్టీ పరీక్ష షెడ్యూల్ మార్చాలని హైకోర్టు ఆదేశం

అమరావతి, మార్చి 4: టెట్, టిఆర్టీ పరీక్షల మధ్య కనీసం నాలుగు వారాల సమయం ఉండేలా షెడ్యూల్లో మార్పులు చేయాలని ఎపి ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ పరీక్షలపై తేదీలపై దాఖలైన పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. రాత పరీక్ష ముగిసిన తర్వాత ఇనిషియల్ కి పై అభ్యంతరాల స్వీకరించేందుకు మరింత సమయం ఇవ్వాలని కూడా తీర్పులో పేర్కొంది.ఐదేళ్ల తర్వాత డీఎస్సీ ని హడావుడిగా నిర్వహించడంపై హైకోర్టు తప్పు పట్టింది. ఈ రెండు పరీక్ష ల మధ్య తగిన సమయం లేదని అభి ప్రాయం వ్యక్తం చేసింది. 2018లో జరిగిన టెట్, టీఆర్టీ మధ్య తగిన సమయం ఇచ్చారని, ఇప్పుడు మాత్రం హడావిడిగా నిర్వహిస్తున్నట్లుగా ఉందని కోర్టు అభిప్రాయపడింది.

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న పలువురు బీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లు ఖరారు

– కరీంనగర్ నుంచి సంతోష్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థులపై ఒక నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న పలువురి పేర్లను ఖరారు చేసినట్టుగా సమాచారం. కరీంనగర్ నుంచి బోయినపల్లి సంతోష్ కుమార్, పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను కేసీఆర్ ఖరారు చేశారు. కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ పార్టీ నేతలతో నేడు (ఆదివారం) జరిగిన సమావేశంలో ఈ నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. ఇక ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో యువతకు పెద్ద పీట వేయాలనే యోచనలో ఉన్న గులాబీ పార్టీ బాస్.. సికింద్రాబాద్ నుంచి తలసాని సాయి కిరణ్ యాదవ్, వరంగల్ నుంచి కడియం కావ్య, నల్గొండ నుంచి గుత్తా అమిత్ రెడ్డి, జహీరాబాద్ నుంచి పోచారం భాస్కర్ రెడ్డి పేర్లను దాదాపు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఇక మల్కాజిగిరి లేదా చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి కాసాని వీరేశంను బరిలోకి దింపాలని గులాబీ పార్టీ యోచిస్తోంది.

మల్కాజ్‌గిరి, చేవెళ్లపై టికెట్లపై ఎడతెగని ఉత్కంఠ!

మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ నుంచి ఎవరు పోటీ చేయనున్నారనే సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది. మరో నియోజకవర్గం చేవెళ్ల విషయంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి పోటీకి నిరాకరిస్తున్నారు. ఇప్పటికే అధిష్ఠానం ఆయన పేరుని ఖరారు చేసినప్పటికీ ఆయన సుముఖంగా లేరు. అయితే మరోసారి పోటీ చేయాలని బీఆర్ఎస్ పెద్దలు రంజిత్ రెడ్డిని బుజ్జగిస్తున్నట్టుగా తెలుస్తోంది. అయినప్పటికీ ఆయన ఆయన నిర్ణయం మార్చుకోలేదని, పోటీ చేయనని తేల్చిచెప్పినట్టుగా తెలుస్తోంది. దీంతో చేవెళ్ల టికెట్‌పై బీఆర్ఎస్ పార్టీలో అనిశ్చితి కొనసాగుతోంది. కాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నేడు (ఆదివారం) పలువురు ఎమ్మెల్యేలతో తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల టికెట్‌పై చర్చ జరిగిందని తెలుస్తోంది. ఇక్కడి నుంచి ప్రత్యమ్నాయంగా కాసాని వీరేశం పేరుని పరిశీలించినట్టు సమాచారం

భార్య, అత్తపై కొడవలితో దాడి.. ఇద్దరి పరిస్థితి విషమం..

అమరావతి, మార్చి 4:భార్య, అత్తపై భర్త విచక్షణా రహితంగా కొడవలితో దాడి చేయడంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అవుకులో చోటుచేసుకుంది.

అవుకు పట్టణంలోని బస్టాండ్ లో భార్యను, అత్తను భర్త రంగస్వామి విచక్షణ రహితంగా నరికాడు.

అనుమానంతో పాటు, కుటుంబ సమస్యలతో భార్య కుమారి (30),అత్త సుబ్బలక్ష్మమ్మ (50) లపై కొడవలితో భర్త రంగస్వామి దాడి చేశాడు. భార్య కుమారి పరిస్థితి విషమంగా ఉంది? అలాగే అత్తకు తీవ్ర గాయాలు కావడంతో ఇద్దరిని అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన అనంతరం రంగస్వామి కొడవలితో వీరంగం సృష్టించాడు. దీంతో రంగస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కొండలరావు బడిపంతులా.. ప్రజా సేవకుడా .. ఎమ్మెల్సీ భూమిరెడ్డి

అమరావతి, మార్చి 4: కౌన్సిలర్ కొండలరావు బడిపంతులా.. లేక ప్రజాసేవకుడా.. అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ?. పులివెందుల మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ గా కొంగనపల్లి కొండలరావు విధులు నిర్వహిస్తున్నారు. కొండలరావు టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి 1998 డి యస్ సి అర్హులకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో ఇతను ఉపాధ్యాయ పోస్టుకు అర్హత సాధించి ఉద్యోగం పొందడం జరిగిందన్నారు. ఇతను లింగాల మండలంలో పుట్టినంతలా మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడన్నారు. అక్కడ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ పిల్లలకు న్యాయం చేస్తున్నాడా, పులివెందుల 23వ వార్డుల కౌన్సిలర్ గా ఉండి ఆ వార్డు ప్రజలకు ఏం న్యాయం చేస్తాడో అర్థం కాలేదన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగం చేయకూడదన్న విషయం అతనికి తెలియదా ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఉంటే ప్రజా ప్రతినిధిగా అనర్హుడన్నారు. కొండలరావు అధికార అండదండలతో ఒకే సమయంలో రెండు విధులను నిర్వహిస్తున్నారన్నారు. ఇటు కౌన్సిలర్ గా ప్రభుత్వ సొమ్ము తీసుకుంటూ, అటు టీచర్ గా కూడా ప్ర భుత్వ సొమ్ము తీసుకుంటున్నాడన్నారు. కొండలరావు కౌన్సిలర్ గా ఉంటూ టీచర్ గా పని చేస్తున్న విషయం మున్సిపల్ అధికారులు కూడా స్పష్టంగా తెలుసన్నారు.

అయినప్పటికీ వారు చర్యలు తీసుకోకపోగా కనీసం విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. జిల్లాలో ఇంత బరితెగింపుగా వ్యవహరిస్తూ విధుల్లో నిర్లక్ష్యం అవినీతికి పాల్పడిన విద్యాశాఖ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, అలాగే తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి ప్రజాప్రతినిధిగా రాజీనామా చేయకుండా టీచర్ గా కొనసాగుతున్న కొండలరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై మహేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్బీ తండా నాయకులు

మహబూబాబాద్, మార్చి 4 :(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎస్ఐ బానోత్ మహేష్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భం గా ఎల్బీ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ కండ్యా, ధరావత్ రమేష్, కారోబార్ జాటోత్ నెహ్రూ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు..

2024-25 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 06 గురికి (బాలురు 3, బాలికలు 3) విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశము కొరకు దరకాస్తులు

మెదక్, మార్చి 4:(నేటినిజం ప్రతినిధి):హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగం పేట మరియు రామంతపూర్ లో 2024-25 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 06 గురికి (బాలురు 3, బాలికలు 3) విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశము కొరకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీమతి విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామంతపూర్ ఒకటో తరగతి ఇంగ్లీష్ మీడియం ప్రవేశానికి దరఖాస్తు వివరాల గురించి ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2017 నుండి 31-05-2018 లోపు జన్మించినవారై ఉండవలెనని చెప్పారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబందిత తహసిల్దార్ చే దృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము మరియు ఆదాయము నివాస దృవీకరణ సర్టిఫికేట్ మరియు విద్యార్థి పుట్టిన తేది దృవీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిదిలో రూ.1.50,000/- మరియు పట్టణ పరిధిలో రూ.2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు విధి గా జత పరచ వలెనని అన్నారు.దరఖాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, మెదక్ జిల్లా నుండి కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందగలరని చెప్పారు. దరఖాస్తులను తేది:-11-03- 2024 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయములో స్వీకరించబడునని తేది 14-03-2021 రోజున ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టర్ మెదక్ గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో మరియు ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడునని అన్నారు ఈ అవకాశామును విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీమతి జి. విజయలక్ష్మి గారు: తెలియజేయనైనది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసినఫోన్ నెంబర్-8328572779

హైబీపీ ఉన్న వాళ్లు మాత్రం నిద్రలో ఎదురయ్యే సమస్యలపై దృష్టి పెట్టాలి

హైదరాబాద్, మార్చి 4 :అలసిపోయిన మనసు, శరీరానికి నిద్ర ఓ దివ్యౌషధం. అయితే, హైబీపీ ఉన్న వాళ్లు మాత్రం నిద్రలో ఎదురయ్యే సమస్యలపై దృష్టి పెట్టాలీ. బీపీకి సైలెంట్ కిల్లర్ అని పేరు. చాలా మందికి తమకు బీపీ (ఊతిణష్ట్ర ఃఖ) ఉన్న విషయమే తెలీదు. అయితే, రక్తపోటు ఉన్న వారికి నిద్రలో కొన్ని సమస్యలు ఎదురవుతాయని, ఇవి ఉన్న వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు.

రాత్రిళ్లు రక్తపోటు పెరగడానికి కారణం ఇదే

సాధారణంగా శరీరంలో అధికంగా ఉన్న సోడియం వదిలించుకునే క్రమంలో బీపీ పెరుగుతుంది. సాల్ట్ సెన్సిటివీ ఉన్న వాళ్లలో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తుందట. కాబట్టి, బీపీ ఉన్న వాళ్లు ఉప్పు వినియోగం కాస్త తగ్గించాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. షుగర్ వంటి దీర్ఘకాలిక రోగాలు నియంత్రణలో లేకపోతే కూడా ఇలాంటి సమస్యలు వస్తాయని అంటున్నారు.

తలనొప్పి

రాత్రుళ్లు తరచూ తలనొప్పి వేధిస్తుంటే కూడా డాక్టర్లను సంప్రదించాలి. సాధారణంగా బీపీ ఉన్న వాళ్లల్లో రాత్రుళ్లు తలనొప్పి మొదలై తెల్లవారుజామున గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందట.

గురక

నిద్రలో అతిగా గురక (ానినీతీతినిణ) పెట్టడం హైబీపీకి ఓ సంకేతం. ముఖ్యంగా మధ్యవయసుకు చేరుకున్న వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కొందరికి పగటి పూట బీపీ లేకపోయినా రాత్రిళ్లు రక్తపోటు పెరుగుతుందని కూడా వైద్యులు చెబుతున్నారు. అనుమానాలు ఉన్నప్పుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని అంటున్నారు.

నిద్రలేమి

బీపీ ఉన్న వాళ్లు సరిగా నిద్రపట్టక కూడా బాధపడతారు. అధిక రక్తపోటు కారణంగా తలనొప్పి, ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటివి తలెత్తి రాత్రుళ్లు నిద్రపట్టదు. కాబట్టి, ఇలాంటి సందర్భాల్లో వెంటనే వైద్యులను సంప్రదించాలి. రాత్రిళ్లు పలుమార్లు మూత్ర విసర్జనకు వెళ్లాల్సి రావడమూ అధికరక్తపోటుకు ఓ సంకేతమని నిపుణులు చెబుతున్నారు

ప్రజాశాంతి పార్టీలో చేరిన బాబూ మోహన్

హైదరాబాద్, మార్చి 4 : సినీరంగంలో ఉర్రూతలూగించిన సీనియర్ నటుడు రాజకీయంగా అత్యంత ఉన్నత స్థాయిలో పదవులను అధిష్టించిన బాబూ మోహన్ మరో చరిత్ర సృష్టించారు. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సమక్షంలో సోమవారం హైదరాబాద్లో ఆ పార్టీలో చేరారు. టీడీపీలో సైకిల్ పై చక్కర్లు కొట్టి.. టీఆర్ఎస్ కారులో జోరుగా హుషారుగా సాగిపోయి?కడకు కాషాయ జెండా చేబూని కమల నాథుడైన బాబు మోహన్ బీజేపీ టిక్కెట్టు లభించక . ఆ అధిష్టానం గుర్తింపు దూరమై చివరికి తన చేతిలోని కమలం రేకులు వాడిపోయినట్టు గ్రహించి.. దైవదూత కేఏ పాల్ ప్రజాశాంతి గూటికి చేరారు.

తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు

-నకిలీ మందులపై కొరడా

హైదరాబాద్ మార్చ్ 4(ఎక్స్ ప్రెస్ న్యూస్): తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆదివారం నాడు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్, నల్గొండ రెండు జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ మందులపై కొరడా జులిపించారు. తప్పుడు ప్రకటనలు ఇస్తున్న షాపులపై అధికారులు దృష్టి సారించారు. హైదరాబాద్‌లోని శాలిబండలో నకిలీ లేబుల్స్‌తో ఆయిల్ నిల్వలను తయారు చేస్తున్న ఓ ఇంట్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం జబ్బులు మాయమవుతాయంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అయో ఆర్గానిక్ ఆల్మండ్ ఆయిల్, ఆయో ఆర్గానిక్ వాల్‌నట్ ఆయిల్, అయో ఆర్గానిక్ కలోంజి ఆయిల్స్ పేరిట నకిలీ లేబుల్స్ సృష్టించి మార్కెట్‌లోకి తీసుకొస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు.

పక్కా సమాచారంతో నకిలీ ఆయిల్స్ తయారు చేసే కేంద్రాలపై రైడ్స్ చేశామని చెప్పారు. నిర్వాహకుల దగ్గరి నుంచి పెద్దమొత్తంలో ఆయిల్ నిల్వలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి విలువ రూ. 21 వేలు ఉంటుందన్నారు. అలాగే నల్గొండలో ఇర్కిగూడెం గ్రామం దామెరచర్ల మండలంలో తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్ఎంపీ దాసరి మల్లయ్య మెడికల్ షాపు నిర్వహిస్తున్నారని డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలిపారు. షాపులో 41రకాల నకిలీ టాబెట్లను సీజ్ చేశారు. వీటి విలువ రూ. 45ఎలు ఉంటుందని అధికారులు వివరించారు. పట్టుబడ్డ యాంటీ బయోటిక్స్, స్టెరయిడ్స్, అనాల్జెసిక్స్, దగ్గు సిరప్‌లు, యాంటీ అల్సర్, యాంటీ డయాబెటిక్స్, యాం టీహైపెర్టెన్సివ్స్ మందులు ఉన్నాయని డ్రగ్ కంట్రోల్ అధికారులు పేర్కొన్నారు.

ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేసుకుంటే చాలు దివ్యాంగులకు వివాహం

హైదరాబాద్ మార్చి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేసుకుంటే చాలు దివ్యాంగులకు వివాహం చేస్తామంటున్నది 'రూపాయి ఫౌండేషన్'. ఆదివారం ఓ జంటను ఒక్కటి చేసింది. సామాజిక సేవలో భాగంగా 15 ఏండ్లుగా దాదాపు వందకుపైగా అనాథలు, దివ్యాంగ జంటలకు వివాహాలు జరిపించిన అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు నాగమల్ల అనిల్‌కుమార్, అరుణ ఇటీవల 'రూపాయి ఫౌండేషన్' పేరుతో మరో సేవా సంస్థను స్థాపించారు. రూపాయితో తమ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుంటే దివ్యాంగ జంటకు ఉచితంగా పెండ్లి చేస్తామని చెప్తున్నారు.సంగారెడ్డికి చెందిన ప్రవళికకు మేడ్చల్‌కు చెందిన మట్టా రమేశ్‌తో సైదాబాద్ మొయిన్ రోడ్డుపై ఉన్న ఎస్బీఐ బిల్డింగ్ ఆర్యా ఈవెంట్స్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు వివాహం జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు. 'దాచిన రూపాయి నిన్ను ధనవంతుడిని చేస్తుంది. దానం చేస్తే అదే రూపాయి నిన్ను ధర్మాత్ముడిగా మారుస్తుంది' అన్న నినాదంతో వివాహాలకు అవసరమైన విరాళాలను సేకరిస్తున్నది రూపాయి ఫౌండేషన్. ఇలాంటి వివాహాలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు తమవంతుగా ఒక్క రూపాయి (9246576070 గూగుల్ పే) విరాళంగా ఇవ్వాలని నాగమల్ల అనిల్, అరుణ విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలి

మెదక్, మార్చి 4:(నేటినిజం ప్రతినిధి):సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు జిల్లా ప్రజలకు సూచించారుప్రజావాణి కార్యక్రమానికి 132 ఆర్జీలు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు, రమేష్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ , వెంకటేశ్వర్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు.విద్య,వైద్య , ఉపాధి, 10ఇతర సమస్యల గురించి 122 మంది నుంచి ఆర్జీలు స్వీకరించమని, తెలిపారు వివిధ సమస్యలపై ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

పాతబస్తీ లో పట్టు.. మజ్లిస్‌కు గట్టి పోటీ.. బరిలోకి బీజేపీ అభ్యర్థిగా మాధవీలత

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);నగరంలో పూర్వ వైభవం కోసం బీజేపీ ప్రయత్నిస్తోంది. పాతబస్తీలో పార్టీని పటిష్టం చేయాలనే ధ్యేయంతో అడుగులు వేస్తోంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ స్థానంలో మజ్లిస్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు విరించి ఆస్పత్రి, లతామా ఫౌండేషన్‌ల చైర్‌పర్సన్ మాధవీలతకు టికెట్ ఖరారు చేసింది. మజ్లిస్‌కు దీటుగా ఉండేందుకే మాధవీలతకు టికెట్ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రాజకీయాలకు మాధవీలత కొత్త. ఆమెకు పార్టీలో గాడ్‌ఫాదర్ ఎవరూ లేరనే చెప్పొచ్చు. ఎంఐఎం కంచుకోటను బద్దలు కొడతానని ఆమె ధీమా వ్యక్తం చేస్తున్నారు. తొలుత హైదరాబాద్ స్థానంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను బరిలో నిలపాలని భావించినా ఆయన నిరాకరించారని సమాచారం.

ఎన్‌సీసీ క్యాడెట్‌గా, క్లాసికల్ సింగర్‌గా మాధవీలత గుర్తింపు తెచ్చుకున్నారు. బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మాధవీలత రెండేళ్లుగా పాతబస్తీ వేదికగా అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటున్నారు. గోశాలతో పాటు భారీ యజ్ఞశాల ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాలు, పాలనా స్ఫూర్తితో బీజేపీలో చేరారు. కొంతకాలంగా పాతబస్తీ ప్రజలతో మమేకమై పేదలను ఆదుకుంటున్నారు. సామాజిక కార్యకర్తగా త్రివుల్ తలాక్‌పై అనేక ముస్లిం మహిళా సంఘాలతో కలిసి పనిచేశారు. ఎంపీ అసదుద్దీన్ ఓవైసీపై కౌంటర్‌గా ఇచ్చిన పలు ఇంటర్వ్యూలతో ఆమె పాపులర్ అయ్యారు. బీజేపీ ప్రతినిధిగా అసదుద్దీన్ విధానాలను తనదైన శైలిలో వ్యతిరేకించడంతో పార్టీ అధిష్ఠానం దృష్టిలో పడ్డారు.

25 ఏళ్లు సంతోష్‌నగర్‌లోనే..

మాధవీలత పాతబస్తీలోని ఓల్డ్ సంతోష్‌నగర్‌లో జన్మించారు. విద్యాదాయిని పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించారు. నిజాం కాలేజీలో డిగ్రీ, కోఠి ఉమెన్స్ కాలేజీలో పొలిటికల్ సైన్స్‌లో పీజీ పూర్తి చేశారు. ఆమె పుట్టి పెరిగిందంతా ఓల్డ్ సంతోష్‌నగర్‌లోనే.

25 సంవత్సరాల పాటు అక్కడే ఉన్నారు. వివాహం అనంతరం భర్త కె.విశ్వనాథ్ (విరించి గ్రూప్ ఫౌండర్)తో కలిసి జూబ్లీహిల్స్‌కు వెళ్లిపోయారు. వీరికి ముగ్గురు పిల్లలు. ప్రస్తుతం బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రి చైర్‌పర్సన్ గా, లతా ఫౌండేషన్ నిర్వాహకురాలిగా వ్యవహరిస్తున్నారు.

కాగా మాధవీలత ఎంపికపై పునరాలోచించాలని హైదరాబాద్ స్థానం కోసం ప్రయత్నాలు చేసిన బీజేపీ భాగ్యనగర్ జిల్లా నాయకులు అధిష్ఠానాన్ని కోరుతున్నారు.

లైట్‌హౌస్ ఛాయచిత్ర ప్రదర్శనను ప్రారంభించిన శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, మార్చి 4:కేంద్ర ఓడరేవులు, జల రవాణా ఉ జల మార్గాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'డైరెక్టరేట్ ఆఫ్ లైట్‌హౌస్ అండ్ లైట్‌షిప్స్', ఈ నెల 3 నుంచి 7 వరకు లైట్‌హౌస్ ఛాయచిత్ర ప్రదర్శనను నిర్వహిస్తోంది. నాలుగు రోజుల పాటు జరిగే లైట్‌హౌస్ ఛాయచిత్ర ప్రదర్శనను కేంద్ర మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మార్చి 3న (సాయంత్రం 4:30 నుంచి) న్యూదిల్లీలోని ఏఐఎఫ్ఏసీఎస్‌లో ప్రారంభిస్తారు. మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులు శ్రీపాద్ వై నాయక్, శ్రీ శంతను ఠాకూర్, సీనియర్ అధికార్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. భారతదేశ తీరప్రాంతాల్లో విస్తరించిన లైట్‌హౌస్‌ల అందం, చారిత్రక ప్రాముఖ్యతను తెలిపే 100 ఛాయాచిత్రాలను ఈ ప్రదర్శనలో ఉంచుతారు.

లైట్‌హౌస్ పర్యాటకాన్ని ప్రోత్సహించడం లైట్‌హౌస్ ఛాయచిత్ర ప్రదర్శన లక్ష్యం. దేశంలోని అన్ని లైట్‌హౌస్‌లను పర్యాటక ప్రదేశాలుగా మార్చడానికి మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉంది. ఇందులో భాగంగా, చారిత్రక లైట్‌హౌస్‌ల్లో సౌకర్యాలు పెంచి, వాటిని పునరుద్ధరిస్తోంది.

దేశవ్యాప్తంగా 75 లైట్‌హౌస్‌ల వద్ద అభివృద్ధి చేసిన పర్యాటక సౌకర్యాలను గౌరవనీయ ప్రధానమంత్రి ఫిబ్రవరి 28న ప్రారంభించారు. భారతదేశంలోని విలక్షణ లైట్‌హౌస్‌లను ఆకర్షణీయమైన పర్యాటక ప్రదేశాలుగా మార్చాలన్న ప్రధాని దూరదృష్టిలో ఇది భాగం. ఈ అద్భుత నిర్మాణాల సంస్కృతి, ప్రాముఖ్యత, ఆకర్షణను ప్రదర్శించడం వల్ల, అవి పర్యాటక అవకాశాలను పెంచుతాయి ఉ స్థానికుల ఆర్థిక వ్యవస్థను పెంచుతాయి. లైట్‌హౌస్‌ల వద్ద 2013-14 సంవత్సరంలో 4.34 లక్షలుగా ఉన్న పర్యాటకుల సంఖ్య 2022-23లో 10.24 లక్షలకు పెరగడం గమనార్హం.

ఎంవీఐ 2030 చొరవ కింద, భారతదేశ వ్యాప్తంగా లైట్‌హౌస్ పర్యాటకాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ లైట్‌హౌసెస్ అండ్ లైట్‌షిప్స్ ప్రోత్సహిస్తోంది. ఈ ప్రాజెక్టు కింద, తమిళనాడు, కేరళ, ఒడిశా రాష్ట్రాల్లోని చెన్నై, అలిప్పీ, కన్నూర్, విజింజం, తంగస్సేరి, వైపిన్, చంద్రభాగ సహా చాలా అనేక లైట్‌హౌస్‌లను పర్యాటక ఆకర్షణలుగా మారుస్తారు. మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 కూడా లైట్ హౌస్‌లను అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలి

ఖమ్మం, మార్చి 4 :(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు లేకున్నా రాష్ట్రాలు అభివృద్ధి చేసాం. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బిల్లులన్నింటికి కే.సి.ఆర్. వంత పాడాడు. కేంద్ర ప్రభుత్వం 3 నల్ల చట్టాలను ప్రవేశ పెట్టినప్పుడు బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు నోరువిప్పలేదు. బయటికి మాత్రం ఆ నల్ల చట్టాలను విమర్శిస్తున్నట్లు దొంగనాటకాలు ఆడిన బీఆర్ఎస్ పార్టీ, బీజేపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీలు ఢిల్లీ కి దోస్తీ గల్లిలో లొల్లి అన్నట్టుగా నాటకాలు చేస్తున్నారు. మీరు ఎన్ని పేర్లు మార్చిన కాంగ్రెస్ పార్టీకి ఒరిగేది ఏమి లేదు బీజేపి బీఆర్ఎస్ పార్టీలు ఒక తాను ముక్కలే.. రాష్ట్రములో 10 సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీ అవినీతికి అండగా బీజేపీ ఉంటుదని ఎద్దేవా చేశారు. 10 సంవత్సరాల ప్రధాని అప్రజాస్వామ్య పాలనకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంది, రాష్ట్రములో బీఆర్ఎస్ కు వీఆర్ఎస్ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు. దేశంలో అవినీతి పోవాలంటే, ప్రజాస్వామ్యం బ్రతకాలంటే, రాజ్యాంగం నిలవాలంటే కాంగ్రెస్ గెలవాలి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. ఖమ్మం విప్లవాల గడ్డ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ప్రజలను కోరారు. రాచరిక పాలనకు చరమగీతం పాడాలి ఖమ్మం పోరాటాల గడ్డ, మరోసారి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఖమ్మం జిల్లా ప్రజలను మోసం చేసిన బీజెపి, బీఆర్ఎస్ లకు తగిన గుణపాఠం నేర్పాలని కోరారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ అనుదినం ప్రజల్లో ఉంటున్నాం. ఆరు గ్యారంటీలానే కాదు ఇన్నాళ్ళు ఆదరణకు నోచుకోని ప్రజల ఆక్రందనలను అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన జిల్లాలోని సమస్యలను పరిష్కరిస్తున్నాం. స్థానికంగా జరిగిన అవినీతిని త్వరలో బట్ట బయలు చేస్తాం. కే.సి.ఆర్ కాలంలో మాటలు పడిపోయిన లీడర్లందరూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఒక్కసారి గతంలో ఖమ్మంకు జరిగిన అన్యాయం గురించి మీరు ఎందుకు పెదవి విప్పలేదో ఆత్మ విమర్శ చేసుకోండి. ప్రజలు వీరికి కర్రు కాల్చి మరోసారి వాత పెట్టే రోజులు ముందున్నాయని అన్నారు.

దేశవ్యాప్తంగా విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు విద్యుత్ వాహనాల నమూనా విధానాన్ని సూచించిన బిఇఇ డైరక్టర్ జనరల్

న్యూఢిల్లీ, మార్చి 4:దేశ సేవలో 22 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా , కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ పరిధిలోని ఇంధన సమర్థతా బ్యూరో (బిఇఇ) వివిధ ప్రభుత్వవిభాగాలు, పరిశ్రమ వర్గాలను ఆహ్వానించి 2024 మార్చి 1న న్యూఢిల్లీలో వ్యవస్థాపక దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. 22వ వ్యవస్థాపక దినోత్సవ థీమ్ కింద "ఇండియాలో కర్బన రహిత చర్యలు, విద్యుదీకరణ ద్వారా ఇంధన పరివర్తన "అంశాన్ని ఎంచుకున్నారు. ఈ కార్యక్రంలో కేంద్ర విద్యుత్, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్.కె. సింగ్, బిఇఇ సంస్థ వినూత్న, ప్రపంచానికే ఆదర్శవంతమైన కార్యక్రమాలు చేపడుతుండడంపట్ల అభినందనలు తెలిపారు. దేశ కర్బనలోద్ను తగ్గించడంలో బిఇఇ పాత్రను మంత్రి ప్రశంసించచారు. ప్రధనాంగా బిఇఇ కృషి కారణంగా 11 సంవత్సరాలకు ముందే దేశ జిడిపిలో ఉద్గారాల తీవ్రతను ఎన్.డి.సి లక్ష్యాకు అనుగుణంగా తగ్గించగలిగినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి బిఇఇ ప్రమాణాలు , లేబిలింగ్ ప్రోగ్రాంలను ప్రారంభించారు. ఇందులో ఒకటి పాకేజ్డ్ బాయిలర్లకు సంబంధించినది కాగా , మరొకటి వాణిజ్యపరమైన బెవరేజ్ కూలర్లకు సంబంధించినది.దీనిని విసి కూలర్ (లేదా బెవరేజ్ కూలర్) అంటారు. అలాగే మంత్రి, ఇండియా ఇవి డైజెస్ట్, స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇండెక్స్ను ఐదవ ఎడిషన్ ను విడుదల చేశారు.

ఈ ఉత్సవాల సందర్భంగా ఎలక్ట్రిక్ మొబిలిటి, ఎలక్ట్రిక్ కుకింగ్లపై ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు, ఇళ్లలో సమర్థంగా ఇంధన పొదుపుతో వంట తయారు చేసుకోవడాన్ని ప్రోత్సహించేందుకు దీనిని నిర్దేశించారు.బిఇఇ 22వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పలు ముఖ్యమైన అంశాలపై చర్చలు కూడ జరిపారు. భారత ఆర్థిక వ్యవస్థపై ఇంధన భారాన్ని తగ్గించడానికి సంబంధించిన అంశాలను ఇందులో చర్చించారు.ఇంధన పరివర్తనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా, మొదటి ప్యానల్ చర్చలో రవాణారంగంలో ఇంధన పరివర్తనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు. ఈ పరివర్తనకు అనసరిస్తున్న విధానాలు, రెగ్యులేటరీ ఏర్పాట్లు, వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ వాహనాలు అందుబాటులోకి రావడం వంటి విషయాలను చర్చలో పాల్గొన్నవారు ప్రస్తావించారు.. నీతి ఆయోగ్ సలహాదారు శ్రీ సుధేందు జ్యోతి సిన్హా , పానెల్ చర్చా కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యుత్ వాహనాల(ఇవిల) వినియోగానికి సంబంధించి ఆయా రాష్ట్రాలు సాధించిన ప్రగతి

'స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్' అనేది గుర్తింపు మాత్రమే కాదు, మన దేశ పర్యాటక పరిశ్రమ భవిష్యత్తును నిర్ణయించే నిబద్ధత

న్యూఢిల్లీ, మార్చి 4:భారతదేశంలో, వర్ధమాన పర్యాటక రంగంలో పారిశుద్ధ్య విధానాలను విప్లవాత్మకంగా మార్చేందుకు కీలక చొరవ ప్రారంభమైంది. జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర తాగునీరు ఉ పారిశుద్ధ్యం విభాగం, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ సహకారంతో 'స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్' (ఎస్‌జీఎల్‌ఆర్) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. పర్యాటకుల కోసం, భారత్‌లో ప్రపంచ స్థాయి పరిశుభ్రత విధానాలు ఉ పారిశుద్ధ్య సౌకర్యాలను అందించాలన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకునా ్నరు. దేశంలోని పర్యాటక ప్రదేశాల్లో అందం ఉ పారిశుద్ధ్య స్థాయిలను మెరుగుపరచడానికి అన్ని పర్యాటక సౌకర్యాలు చురుగ్గా పని చేయాలని కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ సూచించారు. "బాధ్యతతో కూడిన పారిశుద్ధ్యానికి అవసరమైన దిశలో పెట్టుబడుల వల్ల, ఆతిథ్య రంగం విలువ ఉ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది" అని షెకావత్ చెప్పారు.

మధ్యప్రదేశ్‌లోని మధ్లిలో ఉన్న బైసన్ రిసార్ట్స్ మొదటి ఐదు 'స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్' ధృవపత్రాలను పొందింది. ఈ ఘనతపై ఎక్స్ ఖాతా ద్వారా స్పందించిన కేంద్ర మంత్రి, పారిశుద్ధ్య ప్రమాణాలను పెంచడంలో బైసన్ రిసార్ట్స్ అంకితభావాన్ని ప్రశంసించారు.

"మన దేశ ఆతిథ్యం ఉ అభివృద్ధికి రాయబారులుగా, బాధ్యతాయుతమైన పర్యాటక స్ఫూర్తికి బైసన్ రిసార్ట్స్ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. 'స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్' కేవలం గుర్తింపు మాత్రమే కాదు, మన పర్యాటక రంగం భవిష్యత్తును నిర్ణయించే నిబద్ధత" అని శ్రీ షెకావత్ చెప్పారు.

"బైసన్ రిసార్ట్స్ సాధించిన ఈ గుర్తింపు, అన్ని రాష్ట్రాలు/యూటీల్లోని ఇతర పర్యాటక కేంద్రాలకు స్ఫూర్తిగా ఉంటుందని, పర్యాటక కేంద్రాల సౌందర్యం ఉ పారిశుద్ధ్య స్థాయులను మెరుగుపరచడంలో చురుకుగా పాల్గొనడానికి ఒక స్పష్టమైన పిలుపుగా మారుతుందని కేంద్ర తాగునీరు ఉ పారిశుద్ధ్యం విభాగం కార్యదర్శి శ్రీ వినీ మహాజన్ చెప్పారు.

జమ్ము ఉ కశ్మీర్‌లోని పహల్‌గావ్ జిల్లా అనంత్‌నాగ్‌లో, అసోంలోని కజిరంగ జాతీయ పార్క్‌లో "జాతీయ పైలట్ ఆన్ స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇన్ హాస్పిటాలిటీ ఫెసిలిటీస్'' ప్రారంభమైంది. వివిధ హోటళ్లు, రిసార్ట్‌లు, గృహ ఆతిథ్యం యజమాన ులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఏడాది జనవరిలో లక్నవూలో జరిగిన జాతీయ సదస్సు సందర్భంగా ఆవిష్కరించిన ఎస్‌జీఎల ్ఆర్ బుక్‌లెట్, స్థిరమైన అభివృద్ధికి ఉ ప్రపంచ స్థాయి పారిశుద్ధ్య ప్రమాణాల ను పాటించేలా చేయడంలో ఇతర సంస్థలకు మార్గదర్శిగా పని చేస్తుంది. (ఇక్కడ)మిషన్ లైఫ్ కింద, ఎస్‌జీఎ ల్ఆర్ చొరవ 'ట్రావెల్ ఫర్ లైఫ్' (టీఎఫ్ఎల్) కార్యక్రమంతో సమన్వయం చేసుకుంటూ స్థిరమైన పర్యాటకంపై అవగాహన పెంపొందిస్తుంది. పర్యావరణహిత పద్ధతులను అనుసరించేలా పర్యాటకులు ఉ వ్యాపారులను ప్రోత్సహించడం ద్వారా లాభదాయకమైన, బాధ్యతాయుతమైన, స్థితిస్థాపకమైన పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ఎస్‌జీఎల్‌ఆర్ కార్యక్రమం లక్ష్యం.

వైద్య ఆరోగ్య పరిశోధన పట్ల మా నిబద్ధతను ప్రదర్శిస్తూ గత 10 ఏళ్లల్లో నాలుగు రెట్లు పెరిగిన ఐసిఎంఆర్ బడ్జెట్ మొత్తం -డా॥మన్‌సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, మార్చి 4:కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డా. మన్‌సుఖ్ మాండవీయ నేడు న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) పాలకమండలి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డా. భారతి ప్రవీణ్ పవార్ కూడా హాజరయ్యారు. ఇటీవలి కాలంలో ఐసిఎంఆర్ సహకారాలకి, మండలి నేతృత్వంలో చొరవలను అన్వేషించేందుకు, వైద్య పరిశోధన భవిష్యత్ కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌కు రూపురేఖలను ఇవ్వడంపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని నిర్వహించారు.

దేశంలో వైద్య పరిశోధన, అభివృద్ధిని నడిపించేందుకు చొరవలను, ఐసిఎంఆర్ కీలక పురోగతులను డా. మాండవీయ ప్రశంసించారు. ఐసిఎంఆర్ అవిశ్రాంత ప్రయత్నాలతో పాటు భారత ప్రభుత్వ నిబద్ధత, వైద్య పరిశోధన, అభివృద్ధిలో భారతదేశాన్ని ప్రపంచవేదికపై అగ్రగామిగా నిలుపుతుందని ఆయన నొక్కి చెప్పారు.

ఐసిఎంఆర్ పరిశోధన పురోగతి పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ వైద్య ఆవిష్కరణలో భారత్ ప్రపంచ అంచనాలను అందుకునేందుకు మారుతున్న కాలానికి అనుగుణంగా పని చేయవలసిందిగా కౌన్సిల్‌కు విజ్ఞప్తి చేశారు. సరసమైన ధరలలో దేశీయ వైద్య పరికారలను అభివృద్ధి చేయడంలో ప్రైవేటు రంగానికి మద్దతునివ్వాలనే లక్ష్యంతో ఇటీవలే ప్రారంభించిన మెడిటెక్ మిత్రా చొరవను ప్రశంసించారు.

ఐసిఎంఆర్-డిబిటి-ఆయుష్‌తో పాటు జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థల (ఐఎన్ఐలు) సహకారంతో సంప్రదాయ విజ్ఞానాన్ని ఉపయోగించుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభ/త్వం, ప్రైవేట్ రంగానికి మధ్య సహకారం, విద్య, పరిశోధన సంస్థలకు వ్యవస్థాపకతా విధానానికి మద్దతునివ్వాల్సిన కీలక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. దేశంలో పరిశోధనఉ ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థలను పెంపొందించే దిశగా ప్రభుత్వ తిరుగులేని మద్దతుకు డా. మాండవీయ హామీ ఇచ్చారు.

ఐసిఎంఆర్ పురోగమన కృషిని ప్రశంసిస్తూ, లక్ష్యిత పరిశోధనల కోసం ఇతర విభాగాలతో సహకార ప్రాముఖ్యతను డా. భారతి ప్రవీణ్ పవార్ నొక్కి చెప్పారు. మారుమూల ప్రాంతాలకు చేరుకునేందుకు ఎఐ ఆధారిత ఆరోగ్య పరిష్కారల అవశ్యకతను ఆమె పట్టి చూపుతూ, ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రపంచ ఔచిత్యం, పోటీతత్వం కలిగి ఉండాలని పిలుపిచ్చారు.

త్వరలో చేపట్టనున్న చొరవల గురించి మాట్లాడుతూ, ప్రపంచంలో తొలిసారి విజ్ఞానం పై బయోమెడికల్ ఉత్పత్తులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఐసిఎంఆర్ చేపట్టిన విశిష్ట చొరవ, ఫస్ట్ ఇన్ ది వరల్డ్ ఛాలెంజ్ (ప్రపంచంలోనే మొదట సవాలు) ను ఆరోగ్య పరిశోధన విభాగం కార్యదర్శి, ఐసిఎంఆర్ డిజి డా. రాజీవ్ బాల్ పట్టి చూపారు. అధిక సాహసం ఉ అధిక పారితోషకం పరిశోధనలు నిర్వహించడానికి అద్భుతమైన ఆలోచనలతో భారతీయ శాస్త్రవేత్తలకు పెట్టిన పోటీకి నిధులు సమకూరుస్తుందని ఆయన చెప్పారు. నవీన ఎంపిక పద్ధతి ద్వారా ఐడియాలకు నిధులు సమకూరుస్తారని, ఇది భారతీయ బయోమెడికల్ పరిశోధకులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందని ఆయన అన్నారు.

విస్తృత ప్రభావంః ఇటీవలే ప్రారంభించిన జాతీయ ఆరోగ్య పరిశోధన కార్యక్రమం ద్వారా, 12 ప్రాధాన్యత ప్రాంతాలలో/ రంగాలలో పరిష్కార ఆధారిత మిషన్ పద్ధతిలో పరిశోధనను నిర్వహించేందుకు ఒక నవీన చొరవను దేశవ్యాప్తంగా దాదాపు 100 జిల్లాలకు ఐసిఎంఆర్ విస్తరించింది.

బహుళ విభాగాల మధ్య సహకారాలుః నీతీ ఆయోగ్, సిడిఎస్‌సిఒ, సిఎస్ఐఆర్, ఐఐటిలు, డిబిటి, ఎన్ఐపిఇఆర్‌లు, ఐసిఎఆర్, డిడబ్ల్యుసిడి, ఇతర ప్రముఖ సంస్థలతో బహువిభాగాల సహకారానికి ఐసిఎంఆర్ శ్రీకారం చుట్టింది. దీని ఫలితంగా నేషనల్ వన్ హెల్త్ మిషన్, ఆయుష్- ఐసిఎంఆర్ ట్రయల్స్, ఎసిఎస్ఐఆర్- ఐసిఎంఆర్ వైద్య పరిశోధన ఫ్యాకల్టీ, పాల్నా పథకం, పలు రకాల కాన్సర్లకు ఐసిఎంఆర్-జాతీయ కాన్సర్ గ్రిడ్ క్లినికల్ ట్రయల్స్ సహా ఉమ్మడి చొరవలకు ఆస్కారం ఇచ్చింది.

దేశంలో ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను పెంచిపోషించడంః దేశంలో ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను పెంచిపోషించే దిశగా బెంచ్‌టాప్ టెస్టింగ్ (పరికరాల నమూనా రూపొందించే ప్రక్రియలో కీలక అడుగు), చికిత్సకు ముందు, చికిత్స మూల్యాంకనం, ధృవీకరణకు అంకితమైన ఉత్పత్తుల అభివృద్ధి కోసం 7 ఐఐటిలలో ఐసిఎంఆర్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లను, 5 ఐసిఎంఆర్-అత్యాధునిక పరిశోధన కేంద్రాలు (సిఎఆర్)ను ఏర్పాటు చేసింది. ఈ చొరవ ఎఐ ఆధారిత ఆరోగ్య పరిష్కారాలను ప్రోత్సహిస్తూనే మెడ్‌టెక్ రంగంలో మేక్ ఇన్ ఇండియాకు తోడ్పాటునందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా, నీతీ ఆయోగ్ మార్గదర్శనంలో, కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సిడిఎస్‌సిఒ) భాగస్వామ్యంతో ఐసిఎంఆర్ నేతృత్వం వహిస్తున్న మెడ్‌టెక్ మిత్రా చొరవ ఆవిష్కర్తలకు కీలక మద్దతును అందించడంతో పాటుగా, వ్యూహాత్మక తోడ్పాటుతో సరసమైన ధరలో, అందుబాటులో దేశీయ వైద్య పరికరాల అభివృద్ధిని సులభతరం చేయడం, చికిత్సా మూల్యాంకనం, నియంత్రిత సౌలభ్యం, మరిన్ని మెరుగుదలలతో జరుగుతుండగా ఉత్పత్తి వినియోగంలో మార్గదర్శనానికి కీలక మద్దతును అందిస్తుంది.

శ్రామికశక్తిని బలోపేతం చేయడంః ప్రధానమంత్రి మిషన్ రిక్రూట్‌మెంట్ ఉ రోజ్‌గార్ మేలా చొరవలకు అనుగుణంగా, శాస్త్ర, సాంకేతికత, పాలనాపరమైన కేడర్లలో గల 1200 ఖాళీలను గత ఏడాదిలో ఐసిఎంఆర్ విజయవంతంగా భర్తీ చేసింది.

సనాతన ధర్మం వివాదం: ఉదయనిధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల కేసుకు సంబంధించిన ఆయన వేసిన ఓ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది కోర్టు.ఆ సమయంలో ఆయన తీరును తీవ్రంగా తప్పు బట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. పరిణామాలు ఎలా ఉంటాయో తెలిసి కూడా అలా మాట్లాడడం ఏంటని? ప్రశ్నించింది.తమిళనాడు సహా దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో తన వ్యాఖ్యలపై నమోదైన కేసులన్నింటి ని(ఎఫ్ఐఆర్)లను ఒకే చోట విచారించేందుకు అనుమతించాలంటూ ఉదయనిధి స్టాలిన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే.. స్టాలిన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్.. ఉదయనిధి స్టాలిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది."రాజ్యాంగం మీకు అందించిన ఆర్టికల్ 19(1)(జీ)ను(వాక్ స్వాతంత్ర్యం-భావ వ్యక్తీకరణ) మీరే అగౌరవపర్చుకున్నారు. అలాగే.. ఆర్టికల్ 25(మత స్వేచ్ఛా హక్కు)ను కూడా మీరే ఉల్లంఘించుకున్నారు. ఇప్పుడు.. మీ హక్కును రక్షించాలంటూ మీరే ఆర్టికల్ 32(తమ ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు రాజ్యాంగపరమైన పరిష్కారాల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించడం) ప్రకారం కోర్టును ఆశ్రయిస్తారు. మీరు చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి పరిణామాలు ఉంటాయో మీకు తెలియందా?.. మీరు సామాన్యులేం కాదు కదా. మీరు ఒక మంత్రి. జరగబోయే పరిణామాలన్నీ కూడా మీకు తెలిసే ఉంటుంది" అని మండలించింది ధర్మాసనం. ఎఫ్ఐఆర్ లను ఒకే చోట విచారించే అంశంపై ఆయా రాష్ట్రాల హైకోర్టులనే ఆశ్రయించాలని ఉదయనిధి స్టాలిన్ తరపు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వికి బెంచ్ సూచించింది. అయితే.. సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. "ఇప్పటికే ఆయా హైకోర్టులను ఆశ్రయించామని.. గతంలో "అమిష్ దేవగన్, అర్నాబ్ గోస్వామి, నుపూర్ శర్మ, మొహమ్మద్ జుబెర్'' కేసుల్లో నిందితులకు న్యాయస్థానాలు ఊరట ఇచ్చిన అంశాన్ని ప్రస్తావించారు. దీంతో.. ఉదయనిధి స్టాలిన్ పిటిషన్‌ను పరిశీలిస్తామని చెబుతూ.. తదుపరి విచారణను మార్చి 15వ తేదీకి వాయిదా వేసింది సుప్రీం కోర్టు.

ఉదయనిధి స్టాలిన్ ఏమన్నారంటే..

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ కిందటి ఏడాది సెప్టెంబర్‌లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సనాతన ధర్మాన్ని మలేరియా.. డెంగీలతో పోల్చిన జూనియర్ స్టాలిన్, దానిని నిర్మూలిం చాల్సిన అవసరం ఉందంటూ మాట్లా డారు. ఈ వ్యాఖ్యలు దేశ రాజకీయ ాల్లో ప్రకంపనలు సృష్టించాయి. తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకుని.. క్షమాపణలు చెప్పాలంటూ హిందూ సంఘాలు ఆందోళనకు దిగాయి. మరోవైపు రాజకీయంగా బీజేపీ.. ఇండియా కూటమిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు.అయితే.. తనపై విమర్శలకు ఉదయనిధి స్టాలిన్ స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యల్ని మరోలా అర్థం చేసుకున్నారని.. సమాజంలో దుష్ట శక్తులెన్నో పెరిగిపోవడానికి సనాతన ధర్మం ఒక కారణం అవుతో ందనే తాను అన్నానని వివరణ ఇచ్చా రు. అయినప్పటికీ విమర్శలను ఎదుర్కొనేందుకు.. న్యాయపరమైన పోరాటానికి తాను సిద్ధం అంటూ ప్రకటించారాయన.

మహిళలకు నెలకు రూ. 1000 భృతి ప్రకటించిన ఢిల్లీ ప్రభుత్వం

న్యూఢిల్లీ, మార్చి 4: ముఖ్యమంత్రి సమ్మాన్ యోజన కింద 18 ఏండ్లు దాటిన మహిళలందరికీ నెలకు రూ. 1000 భృతి అందచేయనున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి రూ. 76,000 కోట్ల బడ్జెట్‌ను సోమవారం సభలో సమర్పించారు. ఇది అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పదవ బడ్జెట్ కావడం విశేషం.గతంలో విద్యపై వెచ్చించేం దుకు ఆదాయం లేకపోవడంతో ఢిల్లీ వాసులు తమ కొడుకులను ప్రైవేట్ స్కూల్స్‌కు, కూతుళ్లను ప్రభుత్వ పాఠశాలలకు పంపేవారని బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ మంత్రి అతిషి తెలిపారు. అయితే ప్రస్తుతం ఢిల్లీలోని ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే బాలికలు ఐఐటీ, నీట్ పరీక్షలను క్లియర్ చేస్తున్నారని చెప్పారు. దీంతో గతంలో డబ్బున్న కుటుంబాల పిల్లలు సంపన్నులుగా, పేదల పిల్లలు పేదవారిగా కొనసాగు తారనే నానుడి మారిన పరిస్థితి నెలకొం దన్నారు. 2015 నుంచి కేజ్రీవాల్ ప్రభుత్వం 22,711 నూతన తరగతి గదులను నిర్మించిందని చెప్పారు. విద్యకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ ఏడాది విద్యకు రూ. 16,396 కోట్లు కేటాయించామని తెలిపారు. హనువంతుడు సంజీవని తో లక్ష్మణుడిని కాపాడిన విధంగా సత్యేందర్ జైన్ ఢిల్లీ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను పునరుద్ధరించారని ఆమె తెలిపారు.

మినికాయ్ దీవిలో (లక్షద్వీప్) ఐఎన్ఎస్ జటాయు ప్రారంభంతో తన కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించుకోనున్న భారత నావికాదళం

న్యూఢిల్లీ, మార్చి 4:భారతీయ నావికాదళం చీఫ్ ఆఫ్ ది నావల్ స్టాఫ్ (నావికాదళాధిపతి) అడ్మిరల్ ఆర్ హరికుమార్ సమక్షంలో మినికాయ్ దీవిలో ఐఎన్ఎస్ జటాయు నావికాదళ యూనిట్ ను (నావల్ డిటాచ్‌మెంట్) మార్చి 06, 2024న ప్రారంభించనుంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన లక్షద్వీప్ దీవులలో భద్రతా మౌలికసదుపాయాలను మరింతగా పెంపొందించాలనే నావికాదళ సంకల్పంలో ఈ ఘటన ఒక కీలక మైలురాయిని సూచిస్తుంది.

కమాండ్ ఆఫ్ నావల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి (లక్షద్వీప్) నిర్వహణ కింద మినికాయ్ నావికాదళ యూనిట్ ను 1980నాటికే ఏర్పాటు చేశారు. లక్షద్వీప్‌కు దక్షిణాన ఉన్న ద్వీపం మినికాయ్. ఇది కీలకమైన సీలైన్స్ ఆఫ్ కమ్యూనికేషన్ (ఎస్ఎల్ఒసిఎస్-ప్రాథమిక సముద్ర మార్గాల సమాచారం)ని అందిస్తుంది. అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు, వనరులతో ఒక స్వతంత్ర నావికాదళ స్థావరం ఏర్పాటు అన్నది దీవులలో భారత నావికాదళ సంపూర్ణ కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. పశ్చిమ అరేబియా సముద్రంలో సముద్ర దొంగతనాలను, మాదక ద్రవ్య కార్యకలాపాలను నిరోధించేందుకు భారత నావికాదళ కార్యాచరణ కృషిని సులభతరం చేయడమే కాక, కార్యాచరణ పరిధిని ఈ స్థావరం మెరుగుపరుస్తుంది. ఈ ప్రాంతంలో తొలి ప్రతిస్పందనదారుగా భారత నావికాదళ సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటుగా ప్రధాన భూభాగం లేదా దీవితో అనుసంధానతను పెంచుతుంది. దీవుల సమగ్ర అభివృద్ధి దిశగా భారత ప్రభుత్వం పెడుతున్న దృష్టికి అనుగుణంగా నావికాదళ స్థావర ఏర్పాటు జరిగింది.

కవరత్తి దీవులలో ఐఎన్ఎస్ ద్వీప్‌రక్షక్ తర్వాత లక్షద్వీప్‌లో ఏర్పాటు చేస్తున్న రెండవ నావికాదళ స్థావరం ఐఎన్ఎస్ జటాయు. ఐఎన్ఎస్ జటాయు ప్రారంభంతో భారత నావికాదళం లక్షద్వీప్ దీవులలో తన పట్టును బలోపేతం చేయడంతో పాటుగా కార్యచరణ నిఘా విస్తరణ, సామీప్యతతో పాటు నిలదొక్కుకుని కొనసాగుతుంది.ఇది సామర్థ్య నిర్మాణంతో పాటు ద్వీప ప్రాంతాల సమగ్రాభివృద్ధిలో నూతన శకానికి నాంది పలుకుతుంది.

కాళేశ్వరం ప్రాజెక్టు ఎలా కుంగిందో బీఆర్ఎస్ పరిస్థితి కూడా అదే - బీఆర్ఎస్ భవిష్యత్తుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కీలక వ్యాఖ్యలు

ఖమ్మం మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); బీఆర్ఎస్ భవిష్యత్తుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ లో తెలంగాణ సెంటిమెంట్ లేదన్నారు.కారు పార్టీ నిలబడటమే కష్టంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎలా కుంగిందో బీఆర్ఎస్ పరిస్థితి కూడా అదే అన్నారు. కమ్యూనిస్టులు ఉంటేనే ఇండియా కూటమికి స్ట్రెంత్ అని తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానమైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. నల్లగొండ, ఖమ్మం, పెద్దపల్లి, భువనగిరి, వరంగల్ స్థానాలను కావాలని అడిగినట్లు కూనంనేని క్లారిటీ ఇచ్చారు.కమ్యూనిస్టులు ఏకంగా కావాలని.. రేపు జరగబోయే ఎంపీ ఎన్నికల్లో సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఖమ్మం మొదటి నుంచి కమ్యూనిస్టుల కంచుకోట అని.. తక్కువ ఓట్లు వచ్చాయని సీపీఎంను తక్కువ అంచనా వేయలేమన్నారు. ప్రజాపంథా ఆధ్వర్యంలో విప్లవ పార్టీలు ఏకంగా కావడం శుభపరిణామన్నారు. కాంగ్రెస్ పార్టీతో భవిష్యత్తులో స్నేహం కొనసాగుతుందని కూనంనేని స్పష్టం చేశారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పిల్లలకు పోలియో చుక్కలు

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ప్రెసిడెంట్ మరియు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి గారి ఆదేశాలు మేరకు రెడ్ క్రాస్, హైదరాబాద్ జిల్లా శాఖా చైర్మన్ మామిడి భీమిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిన్న రాత్రి సరిగ్గా 12 గంటలకు సికింద్రాబాద్, నాంపల్లి రైల్వే స్టేషన్లో మరియు మహాత్మా గాంధీ బస్ స్టాప్ ల లో పిల్లలకు నిండైన జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో హైదరాబాద్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ వెంకట్ మరియు డిప్యూటీ మెడికల్ హెల్త్ ఆఫీసర్ లతో చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి, రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ బ్లడ్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ బి విజయ్ భాస్కర్ గౌడ్ ,హైదరాబాద్ జిల్లా, రెడ్ క్రాస్ టీం కలిసి ప్రయాణికుల పిల్లలకు పోలియో చుక్కలను వేసి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఐదు సంవత్సరాలు లో బడి న పిల్లలకు కచ్చితంగా రెండు పోలియో చుక్కలు తప్పకుండా వేయించుకోవాలని తెలియజేశారు. చిన్నారుల భవిష్యత్తుకు ఈ పోలియో చుక్క లు అవసరమని భవిష్యత్తులో వారికి పోలియో వ్యాధి సోకకుండా పూర్తిగా నివారించడానికి ఈ చుక్కలు అవసరమని చైర్మన్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు పి వీరమణి, వినయ్ కిశోర్ మరియు రెడ్ క్రాస్ వాలంటీర్లు లక్ష్మీపార్వతి, శిల్పారెడ్డి, హరిప్రియ ధర్మ తేజ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ పోరాటం..

- 6న నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు: కేటీఆర్

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి హస్తం పార్టీ అడ్డమైన హామీలు ఇచ్చిందని విమర్శించారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పారని, అయితే అధికారంలోకి రాగానే ఆ పార్టీ నేతలు మాటమార్చారని చెప్పారు. కాంగ్రెస్ నేతలు రెండు నాల్కల ధోరణి అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడానికి నిరసనగా ఈ నెల 6న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా 7న కలెక్టర్లు, ఆర్డీవోలకు విజ్ఞాపన పత్రాలు ఇస్తామని చెప్పారు.'బీఆర్ఎస్ పాలనలో ప్రతి విషయంలో ప్రతి విషయంపై ఆరోపణలు చేశారు. అప్పటి ప్రభుత్వ పథకాలనే ప్రస్తుత సర్కారు కొనసాగిస్తున్నది. ఎల్ఆర్ఎస్ పథకమే దీనికి ఉదాహరణ. నాడు ఎల్ఆర్ఎస్‌పై అప్పటి ఎంపీ, ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోర్టులో కేసు వేశారు. కోమటిరెడ్డి కోర్టు కేసుకు సంఘీభావం తెలుపుతున్నా. నామినల్ ఫీజులతో భూములను రెగ్గులరైజ్ చేయడానికి అప్పుడు అవకాశం ఇచ్చాం. ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని ఇప్పటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దని భట్టి పిలుపునిచ్చారు. ఉచితంగా భూములను రెగ్యులరైజ్ చేస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. నో ఎల్ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అని ఉత్తమ్ అన్నారు. ప్రజల రక్తమాంసాలు పీలుస్తున్నారని సీతక్క ఆనాడు అన్నారు. భట్టి, ఉత్తమ్, సీతక్క ఇప్పుడు సమాధానం చెప్పాలి.మార్చి 31 కల్లా కట్టి తీరాలని ప్రజల మెడమీద కత్తి పెట్టారు. ప్రజల నుంచి రూ.20 వేల కోట్లు వసూలు చేయడానికి సిద్ధం చేశారు. ఎల్ఆర్ఎస్ ప్రభుత్వ ఖజానా నింపడానికే అన్నారు. దీనివల్ల 24 లక్షల పైచిలుకు కుటుంబాలకు భారం పడుతుంది. ఒక్కో కుటుంబంపై లక్ష రూపాయల పైచిలుకు భారం పడుతుంది. కాంగ్రెస్ చెప్పినట్లు ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలి. రిజిస్ట్రేషన్ అయిన స్థలాలకు మళ్లీ ఎందుకు డబ్బులు కట్టాలని భట్టి అడిగారు. ఆనాటి భట్టి డిమాండునే నేను పునరుద్ఘాటిస్తున్నామన్నారు.చిత్తంగా ఎల్ఆర్ఎస్ చేయాలని బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. ఇందులో భాగంగా ఈ నెల 6 రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు బీఆర్ఎస్ పిలుపునిస్తున్నది. హైదరాబాద్‌లో హెచ్ఎండీఏ ఆఫీస్ ముందు ధర్నా చేస్తాం. జ

తెలంగాణ బీజేపీలో ఎన్నికల ఖర్చు పై రచ్చ..

– హైకమాండ్ ఏం తేల్చబోతుంది?

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ కాషాయ పార్టీలో కొత్త రచ్చ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల ఖర్చు విషయంలో పోటీ చేసిన అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఫండ్ పక్కదారి పట్టిందని పలువురు నేతలు రచ్చకెక్కుతున్నారు. మరికొందరు అధిష్టానం వరకు ఈ వివాదాన్ని తీసుకువెళ్లారు. బీజేపీ హైకమాండ్ ఎన్నికల ఖర్చు లెక్కలపై ఏం తేల్చబోతుంది ? లెక్కలు సరిచేస్తారా ? వదిలేస్తారా ?తెలంగాణపై బీజేపీ హైకమాండ్ ఫోకస్ పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల ఖర్చు లెక్కలపై ఆరా తీస్తోంది. ఎన్నికల సందర్భంగా వచ్చిన పార్టీ ఫండ్ దారితప్పిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై పలువురు బీజేపీ అభ్యర్థులు హస్తినకు ఫిర్యాదులు చేశారు. పార్టీ హైకమాండ్ ఇచ్చిన నిధులు కింది వరకు అందకపోవడంతో.. చాలా సెగ్మెంట్లలో పార్టీ ఓడిపోయిందని వారు అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లారట. రాష్ట్రానికి చెందిన పలువురు నేతల ఫిర్యాదు మేరకు నిధుల సంగతి తేల్చేందుకు తెలంగాణలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు చెందిన షాడో టీమ్ రంగంలోకి దిగిందని చెబుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను మూడు కేటగిరీలుగా విభజించి ఫండ్ కేటాయించిందని పలువురు అభ్యర్థులు చెబుతున్నారు. నియోజకవర్గాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించారని వారు వెల్లడించారు. ఏ కేటగిరీ అంటే గెలిచేదిగా, బీ అంటే కొంచెం కష్టపడితే గెలిచేదిగా, సీ కేటగిరి అంటే గెలిచే ఛాన్స్ లేకపోయినా.. పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడమే లక్ష్యం. అయితే పార్టీకి ఏమాత్రం బలం లేని పలు అసెంబ్లీ సెగ్మెంట్లకు భారీగా నిధులు సమకూర్చారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అదే గెలుపునకు దగ్గరలో ఉన్నారనుకున్న సెగ్మెంట్లకు చాలా తక్కువ నిధులు కేటాయించడంతో ఓటమి పాలయ్యామని పలువురు పార్టీ అధిష్టానం ముందు ఆవేదన వ్యక్తం చేశారట. అభ్యర్థుల నుంచి అందిని ఫిర్యాదుల మేరకు అసలు..ఎవరికెంత ఇచ్చారనే దానిపై అమిత్ షా టీమ్ రంగంలోకి దిగిందని చెబుతున్నారు. ఈ వివరాలపై ఆరా తీస్తున్న హైకమాండ్ బృందానికి సర్దిచెప్పేందుకు రాష్ట్ర నాయకత్వం హైరానా పడుతోంది.

నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన కత్తుల వినీల

ఖమ్మం, మార్చి 4 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం టేకులపల్లి కేసీఆర్ టవర్స్లో నివాసం ఉంటున్న నిరుపేద యువతి కత్తుల వినీల ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో గురుకుల టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులలో ఘనవిజయం సాధించారు. తండ్రి కత్తుల వీరనరసింహ 2011లో మృతి చెందారు. వీరిది పేద కుటుంబం, తల్లి వెంకటలక్ష్మి వీరిది చిన్నపాటి హోటల్ రేఅక్కడితే డొక్కాడని కుటుంబం సోదరి వివేక ఎంఏ(తెలుగు)చదివారు. కత్తుల వినీల డిగ్రీలో బీఈడీ, ఎంఏ(ఆంగ్లం), ఎల్ఎల్ బి, ఎంఏ(సోషియాలజీ) పూర్తి చేశారు. రఘునాథ పాలెంలోని మైనార్టీ గురుకుల విద్యాలయంలో పొరుగు సేవల ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేశారు.

ఘనంగా సుమన్ షోటోకాన్ కరాటే స్పోర్ట్స్ గ్రాండ్ బెల్ట్ టెస్ట్ అవార్డ్స్

ఖమ్మం, మార్చి 4 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని స్థానిక వర్తక సంఘం భవనంలో జల్లెల శ్రీనివాసరావు(తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో షోటో కాన్ కరాటే స్పోర్ట్స్ గ్రేడింగ్, బెల్ట్ టెస్ట్ అవార్డు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినీ హీరో ఎస్.ఎస్.ఎస్ కరాటే అసోసియేషన్ చైర్మన్ సుమన్ హాజరై పాల్గొన్న స్టూడెంట్స్ అందరికి సర్టిఫికెట్స్, బెల్ట్స్ అందజేశారు.

– అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన టేకులపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినిలు

టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సంబంధించిన 26 మంది విద్యార్థినిలు మాస్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మైథిలి, పి.డి. మాదవిలత, మాస్టర్ రామకృష్ణ, విద్యార్థినిలు పి.శ్రీవల్లి, పుణ్యశ్రీ, స్రశ్మితలను ప్రశంసించారు.

– శబాష్ వీరన్న

వీరన్న కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సాయి గణేష్ నగర్ కు చెందిన బి. ఆనంద్ సాయి రామ్, దినేష్ సాయి రామ్ లను గ్రేడింగ్, బెల్ట్ టెస్ట్ లో ప్రదర్శన పట్ల అకాడమీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిద రాష్ట్రాల, జిల్లాల నుండి కరాటే మాస్టర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభిరామ్ మొబైల్,ఎలక్ట్రికల్ షాప్‌ను ప్రారంభించిన వైరా ఆత్మకమిటీ ఛైర్మన్

ఖమ్మం, మార్చి 4 :(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం గోపవరం గ్రామానికి చెందిన ప్రొప్రైటర్ నిఖిల్ నూతనంగా ఏర్పాటు చేసిన అభిరామ్ మొబైల్ అండ్ ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొనకంచి మోషే, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇశ్రం సైదులు, షేక్ హుస్సేన్, దొక్క కృష్ణ, నాగరాజు, రామారావు, తదితరులున్నారు.

టీటీడీ కళాశాలల్లో డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ

తిరుపతి, మార్చి 4 :తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాలు శాశ్వత ప్రాతిపదికన తితిదే డిగ్రీ కళాశాలలు/ ఓరియంటల్ కళాశాలల్లో డిగ్రీ లెక్చరర్లు, తితిదే జూనియర్ కళాశాలల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 78 పోస్టులను భర్తీ చేయనున్నారు. అందులో డిగ్రీ లెక్చరర్ 49 పోస్టులు, జూనియర్ లెక్చరర్ 29 పోస్టులు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, హిందూ మతానికి చెందిన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకి దరఖాస్తు చేసుకోవాలి. కనీసం 55% మార్కులతో సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, నెట్/ స్లెట్ అర్హత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. సరైన అర్హతలు గల అభ్యర్థులు మార్చి 7 నుంచి 27 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. రాత పరీక్ష (కంప్యూటర్ ఆధారిత పరీక్ష), సర్టిఫికేట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. రూ.370. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్–సర్వీస్ మెన్ అభ్యర్థులకు రూ.250 చెల్లిస్తే సరిపోతుంది.

బడ్జెట్ లో సున్నా నిధులిచ్చిన మోదీ మీకు పెద్దన్నా–కవిత

హైదరాబాద్, మార్చి 4 :ప్రధాని నరేంద్ర మోదీని పెద్దన్న అని సంభోదించిన సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కౌంటరిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ పెద్దన్న ఎలా అవుతారో చెప్పాలన్నారు.

ఎమ్మెల్సీ కవిత సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ సభలో ప్రధాని మోదీని రేవంత్ పెద్దన్న అని సంభోదించారని, దీంతో, బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అని అర్థం అవుతుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని గళమెత్తారు.. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో నంబర్–3ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ జీవో రద్దు చేయాలని కోరుతూ ఈనెల ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం రోజున ధర్నా చౌక్‌లో నల్ల రిబ్బన్లతో ధర్నా చేస్తామని చెప్పారు.. 33శాతం రావాల్సిన రిజర్వేషన్ ఈ జీవోతో హరించుకుపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందని కవిత అన్నారు..

మార్చి5 న చలో నిజాంబాద్...

అంతర్జాతీయ శ్రామిక మహిళా ర్యాలీ,సదస్సు

– భారత ప్రగతి శిల మహిళా సంఘం జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క

సంగా రెడ్డి మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);114 వ అంతర్జాతీయ 114 వ శ్రామిక మహిళా దినం మార్చి 8, సందర్భంగా 1 నుండి 8 వరకు దేశ వ్యాప్తంగా " హక్కుల సంఘటిత సందేశ దినంగా'' సబలు,సమావేశాలు నిర్వహించాలని భారత ప్రగతి శిల మహిళా సంఘం కేంద్ర కమిటీ పిలుపు నివ్వడమైనది ఈ సందర్భంగా జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ క్క పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు అంతర్జాతీయ మహిళా పోరాట దినం మార్చి 8 నాటికి ప్రకటించి 114 సం నిండినా ,శ్రీ పురుషునితో సమానంగా సమానంగా చూడడం లేదని ఆకాశం లో సగం,పోరులో సగం అయిన మహిళలు ఇంకా పురుషాధిక్యత కింద నలిగి పోతున్నారు ,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటనీ, నక్సల్ బరి,శ్రీకాకుళం, గోదావరిలో య రైతాంగ ప్రతిఘటన పోరాటాల్లో మహిళలు ముందు నిలిచి పోరాడి నారు,అమరుల నెత్తుటి త్యగని బుజాన వేసుకొని భూమి,భుక్తి,విముక్తి కోసం ఎందరో శ్రామిక మహిళలు అమరులయ్యారు. నేటికీ నిత్య నిర్యాధుల మధ్య ఎందరో మహిళా కామ్రేడ్ స్ సమ సమాజ స్థాపన కోసం పోరాడుతూ,అమరులు అవుతూ నే ఉన్నారు ,అలాంటి కమ్రేడ్స్ కు ఎఖాచి, 114 వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం సందర్భంగా విప్లవ జేజేలు తెలుపుతున్నాం కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలుఅదాని,అంబానీ,లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు దేశ సంపద దొచిపెడుతున్నరు,పోరాడి సాధించుకున్న హక్కులు హరించి వేస్తున్నారు,ప్రజా వ్యతిరేక చెట్టలతో అ ప్ ర ్ ప ల ్ , ఆత్మహత్యలు,నిరుద్యోగం,ఆకలి చావులు,దరిద్రం, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, బావిషతులో శ్రీ లంక , ఎా క్రి స్తా న్ , బు ట న్ , బం గ్లా దే శ్ , లాంటి పరిణామాలు భారత దేశానికి వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయిఇలాంటి క్రమంలో యావత్ శ్రామిక విప్లవ మహిళా లోకం సంఘటితం అవ్వాలి, అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట వారసత్వాన్ని కొనసాగించాలిఇందులో భాగంగా ఈ నెల 5 ననిజంబాద్ లో జరుగు ర్యాలీ,సదస్సును జయప్రదం చేయాలని శ్రామిక మహిళా లోకం,అభ్యుదయ వాదులు,కార్మిక,కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పద్మక్క కోరారు.

నిజమాబాద్ జిల్లా దారుణం..విద్యార్థుల మధ్య ఘర్షణ తోటి విద్యార్థి మృతి

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నిజమాబాద్ జిల్లా దారుణం చోటు చేసుకుంది. విద్యార్థుల జరిగిన ఘర్షణ ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని గాంధారి మండలం తిప్పారి తండాకు చెందిన వెంకటేష్(23) బోధన్‌లోని బీసీ హాస్టల్‌లో ఉంటూ చదువుతున్నాడు. ఈ క్రమంలో వెంకటేష్ పరీక్షలు ఉన్నందున చదువుకోవాలని విద్యార్థులకు సూచించాడు. దీంతో ఇంటర్ విద్యార్థులు, వెంకటేష్ మధ్య మాట మాట పెరిగి ఘర్షణకు దిగారు. వెంకటేష్‌ను ఇంటర్ విద్యార్థులు గొంతు నులిమి హత్య) చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆరుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేష్ మృతితో తండాలో విషాదం నెలకొంది.

నాలుగు నిండు ప్రాణాలను బలిగొన్న 'మనీ స్కీమ్'

–పరువుకోసం ముగ్గురు పిల్లలను చంపిన తండ్రి ఆత్మహత్య.. శంకర్‌పల్లిలో విషాదం

రంగారెడ్డి మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రంగారెడ్డి శంకర్‌పల్లిలో విషాదం చోటుచేసుకున్నది. ముగ్గురు పిల్లలను చంపిన తండ్రి.. తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. శంకర్‌పల్లి మండలంలోని టంగుటూరుకు చెందిన రవి (35) 'మనీ స్కీ?మ్' పేరుతో చుట్టుపక్కల గ్రామాల్లోని వారితో డబ్బులు కట్టించాడు.

దీని ద్వారా రూ.వెయ్యికి రూ.3000, 58 రోజుల వ్యవధికి రూ.లక్షకు రూ.5 లక్షలు ఇప్పిస్తానంటూ డబ్బులు కట్టించాడు. తీరా డబ్బులు ఇవ్వకపోవడంతో కట్టిన వారంతా అతడిని అడగడం మొదలు పెట్టారు. డబ్బులు ఇవ్వాలంటూ ఒక్కొక్కరుగా ఇంటికి రావడంతో ఏం చేయాలో తోచని స్థితిలో ముగ్గురు పిల్లలను చంపేసి తానూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టిడిపి లో చేరికల ఎఫెక్ట్: నెల్లూరు జిల్లానేతల ఇళ్లలో సోదాలు

నెల్లూరు మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వైసిపికి బలమైన జిల్లాల్లో నెల్లూరు ఒకటి. టిడిపి లో చేరికల ఎఫెక్ట్ తో నెల్లూరు జిల్లానేతల ఇళ్లలో పోలీసులు సోదాలు నిఎవహిస్తున్నరు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 15 చోట్ల పోలీసులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోసం భారీ ఎత్తున డబ్బు నిల్వ చేశారన్న సమాచారంతోనే ఈ దాడులు చేపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో ఒక్కసారిగా కలకలం రేగింది. అటువంటి జిల్లా ఇప్పుడు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వైసీపీకి కీలకమైన నేతలు అంతా పార్టీని వీడారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో వైసీపీలో ఒక రకమైన కలవరం ప్రారంభమైంది. గత ఎన్నికల్లో వైసీపీకి పనిచేసిన చాలామంది నాయకులు పార్టీని వీడారు. అందులో వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి బలమైన నేతలు కూడా ఉన్నారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈరోజు విపక్షటీడిపినేతల ఇళ్లను టార్గెట్ చేస్తూ పోలీసులు తనిఖీలు నిర్వహించడం విశేషం.

పోలీసులు సోదాలు చేస్తున్న టిడిపి నేత విజితా రెడ్డి నివాసానికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రధానంగా మాజీ మంత్రి నారాయణ, ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసాలను పోలీసులు టార్గెట్ చేసుకున్నట్లు సమాచారం. వీరిద్దరికీ ఆర్థిక సాయం అందిస్తున్న ఫైనాన్సియర్ల ఇళ్లు కూడా తనిఖీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే నెల్లూరు జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలో చేరారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వైసీపీని వీడారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇటీవలే వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో ఈయన నెల్లూరు ఎంపీ స్థానానికి పోటీ చేయనున్నారు. నెల్లూరు అసెంబ్లీ స్థానానికి మాజీ మంత్రి నారాయణ పోటీ చేయనున్నారు. ఈ ఇద్దరు నేతలు ఆర్థికంగా బలవంతులే. దీంతో వైసీపీలో ఒక రకమైన కలవరం ప్రారంభమైంది. అందుకే ఇక్కడ ఎంపీగా విజయసాయిరెడ్డి పేరును జగన్ ప్రకటించారు. ఇప్పటికే సీనియర్ నేతలు అందరూ వైసీపీని వీడారు. జూనియర్లతోనే రాజకీయం చేయాలని జగన్ భావిస్తున్నారు. అయితే టిడిపిని ఎన్నికల్లో దెబ్బతీయాలంటే.. నేతల మానసిక స్థైర్యంపై దెబ్బ కొట్టాలని భావించారు. అందులో భాగంగానే పోలీసులతో తనిఖీ చేయించినట్లు తెలుస్తోంది.

గత రెండు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దారుణంగా దెబ్బతింది. అటువంటిది నేతల చేరికలతో అనూహ్యంగా పుంజుకుంది. ముఖ్యంగా వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో జిల్లాలో టిడిపి బలం పెరిగింది. అటు ఆనం రామనారాయణరెడ్డి లాంటి సీనియర్ సైతం చేరడంతో గెలుపు పై నమ్మకం ఏర్పడింది. టిడిపి నేతలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుండడం.. నాయకత్వం సైతం ప్రోత్సహిస్తుండడంతో జిల్లా నేతలు దూకుడుగా ముందుకు సాగుతున్నారు. ఈ పరిణామాల క్రమంలోనే తనిఖీల పేరిట ప్రభుత్వం భయాందోళనకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికల ముంగిట ఈ తరహా ప్రయత్నాలకు భయపడమని.. జిల్లాలో పదికి పది స్థానాలు సాధిస్తామని టిడిపి నాయకులు చెబుతున్నారు. వైసిపికి బలమైన జిల్లాల్లో నెల్లూరు ఒకటి. గత రెండు ఎన్నికల్లో ఆ జిల్లా ఏకపక్షంగా నిలిచింది. 2019 ఎన్నికల్లో పదికి పది స్థానాలు వైసిపి దక్కించుకుంది.

ప్రతి నగరంలో అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల ఏర్పాటు లక్ష్యం కావాలి - శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, మార్చి 4:కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈరోజు న్యూ ఢిల్లీలో అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్ (యూ సీ బీలు), నేషనల్ అర్బన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ యూ సీ ఎఫ్ డీ సీ) కోసం చత్ర సంస్థను ప్రారంభించారు. కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మ, సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భూటానీతో పాటు ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ అమిత్ షా తన ప్రసంగంలో, సహకార సంస్థల మధ్య సహకారాన్ని మరియు పరస్పర పురోగతిని ప్రోత్సహించే శక్తిని అందించకపోతే మనం ముందుకు సాగలేమని అన్నారు. దాదాపు 20 ఏళ్ల పోరాటం తర్వాత ఈరోజు ఎన్‌యూసీఎఫ్‌డీసీ స్థాపన జరుగుతోందని ఇది మనందరికీ ఎంతో శుభ దినమని పేర్కొన్నారు.

ప్రారంభంలో సహకార మంత్రిత్వ శాఖ మరియు సహకార రంగం వివిధ మంత్రిత్వ శాఖలలో చెల్లాచెదురుగా ఉన్నాయని కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహకార శాఖకు కొత్త ఊపిరి పోస్తూ ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. సహకార మంత్రిత్వ శాఖ రూపంలో సహకార ఉద్యమానికి చత్రం పట్టిందని ఆయన పేర్కొన్నారు. 125 సంవత్సరాలుగా సహకార రంగం పోరాడి తన ఉనికిని కాపాడుకుందని కానీ ఇప్పుడు ప్రభుత్వ వ్యవస్థ మద్దతుతో అది వేగంగా అభివృద్ధి చెందుతుందని మరియు దేశ ఆర్థిక వ్యవస్థలో గౌరవాన్ని సాధిస్తుందని శ్రీ షా తెలిపారు. సహకార ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశం వంటి విశాలమైన దేశంలో అభివృద్ధి యొక్క పరామితి కేవలం సంఖ్యలు కాదని దేశ అభివృద్ధిలో ఎంత మంది పాల్గొంటున్నారో తెలిపే ముఖ్యమైన పరామితి ద్వారా అంచనా వేయాలని సహకార మంత్రి ఉద్ఘాటించారు.

శ్రీ అమిత్ షా ఈ చత్ర సంస్థ నేటి ఆవశ్యకత అని మరియు స్వీయ నియంత్రణ కోసం నూతన ప్రారంభాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్థ ఏర్పడిన తర్వాత దేశంలోని అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల అభివృద్ధి అనేక రెట్లు పెరుగుతుందన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బీ ఐ) యొక్క అన్ని నిబంధనలకు కట్టుబడి ఉండటం మరియు మనల్ని మనం ఉన్నతీకరించుకోవడం చాలా అవసరం మన విశ్వసనీయతకు కీలకమైన అవసరాన్ని శ్రీ షానొక్కి చెప్పారు. అలా చేయడంలో విఫలమైతే రానున్న కాలంలో పోటీలో నిలదొక్కుకోలేమని పేర్కొన్నా రు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్‌కు అనుగుణంగా చిన్న బ్యాంకులను సిద్ధం చేసే చత్ర సంస్థ ప్రధాన పాత్రను శ్రీ షా హైలైట్ చేశారు. భవిష్యత్ లో ప్రతి నగరంలో అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులను తెరవడమే మన లక్ష్యం కావాలని అన్నారు. సహకార రుణాల లో మంచి పనితీరు కనబరుస్తున్న క్రెడిట్ సొసైటీలను బ్యాంకులుగా మార్చేందుకు చత్ర సంస్థ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రి, సహకార మంత్రి అన్నారు. ఎన్ యూ సీ ఎఫ్ డీ సీ యొక్క లక్ష్యాలలో ఒకటి క్రెడిట్ సొసైటీలు మరియు అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల సేవలు మరియు సంఖ్యలను విస్తరించడం అని ఆయన పేర్కొన్నారు. ప్రతి నగరంలో అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులను ఎలా ఏర్పాటు చేయాలనే దానిపై కాలపరిమితితో కూడిన కార్యక్రమాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది. సహకార ఉద్యమాన్ని సజీవంగా ఉంచుకోవాలంటే దానిని అనువైనదిగా అనుకూలం గా విస్తరించాలని అన్నారు. చత్ర సంస్థ చిన్న బ్యాంకులకు వివిధ సౌకర్యాలను అందిస్తుంది, బ్యాంకులు మరియు రెగ్యులేటర్ల మధ్య సంభాషణను సులభతరం చేస్తుంది మరియు కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి కృషి చేస్తుంది. మన పరిధులను విస్తృతంగా మరియు అందరినీ కలుపుకొని పోయేలా చేయడానికి సంస్థ కృషి చేయాల్సిన అవసరం ఉందని శ్రీ షా ఉద్ఘాటించారు. సహకార ఉద్యమాన్ని విస్తృతం చేయాలంటే అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులను బలోపేతం చేయాల్సిన బాధ్యత చత్ర సంస్థ దేనని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు వ్యాపారం నిర్వహించేందుకు క్లియరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం చాలా అవసరమని శ్రీ అమిత్ షా అన్నారు. ప్రస్తుతం మనకు 1,500 బ్యాంకుల 11,000 శాఖల సమిష్టి బలం ఉందని, 5 లక్షల కోట్ల రూపాయల డిపాజిట్లు, మొత్తం 3.50 లక్షల కోట్ల రూపాయల రుణాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇది ఒక ముఖ్యమైన బలమని, దీనిని మెరుగుపరచడమే కాకుండా, మొత్తం అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల వ్యవస్థను పటిష్టం చేయడానికి సమిష్టిగా వినియోగించుకోవడమే లక్ష్యంగా ఉండాలని శ్రీ షా అన్నారు. దేశంలోని అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు తమ నికర ఎన్‌పిఎ రేటును 2.10%కి తగ్గించాయని, ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. చత్ర సంస్థ కి పునాది వేయడానికి రాబోయే మూడేళ్లలో కష్టపడి పనిచేయాలని శ్రీ షా ఉద్ఘాటించారు.

ఈ రోజు ప్రారంభించబడిన సంస్థ కేవలం చత్ర సంస్థ మాత్రమే కాదు, మన సమస్యలన్నింటినీ పరిష్కరించే ప్రధాన మార్గం అని కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి పేర్కొన్నారు. సామాన్యుల జీవితాల్లో ప్రగతి సాధించాలంటే అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులే మార్గమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం గురించి మాట్లాడుతున్నప్పుడు, ఆర్థికాభివృద్ధి లో అందరినీ కలుపుకొని, సమగ్రంగా ఉండాలన్న ఆయన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. ఈ భావనతో మనం ముందుకు వెళ్లాలంటే ప్రతి గ్రామం మరియు నగరంలో యువతను మరియు స్టార్టప్‌లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని దీనికి యూ సీ బీలను మించిన మార్గం లేదని శ్రీ షా ఉద్ఘాటించారు. చిన్న బ్యాంకులకు అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులకు ఈ చత్ర సంస్థ రక్షణ కవచమని, ఇది డిపాజిటర్లలో విశ్వాసాన్ని పెంచుతుందని, రాబోయే రోజుల్లో ఈ పనిలో మరింత పురోగతి ఉంటుందని శ్రీ షా అన్నారు.

పాలు ఉన్న చోట సంపద.. డిప్యూటీ సిఎం భట్టి..

హైదరాబాద్, మార్చి 4 : రాష్ట్రంలో డెయిరీ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో నేడు జరిగిన 50వ పాడిపరిశ్రమ సదస్సు–2024ను జ్యోతి ప్రజ్వలన చేసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక నిధులు కేటాయించామన్నారు. పాడి రంగం అభివృద్ధి

లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరం

-లంచం కేసుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలకు రక్షణ ఇవ్వలేం
- పీవీ నర్సింహారావు కేసులో జరిగిన విచారణను విశ్లేసహించిన కోర్ట్
-పివి కేసులో ఇచ్చిన తీర్పు వల్ల ప్రమాదం ఉంది
-ఆ తీర్పును కొట్టివేస్తున్నామన్న న్యాయమూర్తులు
-పార్లమెంటరీ హక్కుల ద్వారా అవినీతిపరుల్ని రక్షించడం సరైన విధానం కాదు
-తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ఒకవేళ లంచం తీసుకున్నట్లు ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తే, అప్పుడు వాళ్లను విచారించవచ్చు అని సుప్రీంకోర్టు తెలిపింది. ఆర్టికల్ 105, 194ను సాకుగా చూపి వాళ్ల విచారణ నుంచి తప్పించుకోవడం కుదరదని సుప్రీం ధర్మాసనం తెలిపింది.

సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. ఆ బెంచ్‌లో జస్టిస్ ఏఎస్ బొప్పన్న, ఎంఎం సుంద్రేశ్, పీఎస్ నరసింహ, జేబీ పర్దివాలా, పీవీ సంజయ్ కుమార్, మనోజ్ మిశ్రా ఉన్నారు.పార్లమెంట్‌లో సభ్యులు ఏదైనా మాట్లాడినా లేక ఓటు వేసినా.. అలాంటి కేసుల్లో ఆర్టికల్ 105(2) ప్రకారం ఎంపీలకు పూర్తి రక్షణ ఉంటుంది. ఆ ఆర్టికల్ ప్రకారం వాళ్లను విచారించడం కుదరదు. అలాగే ఎమ్మెల్యేలకు ఆర్టికల్ 194(2) రక్షణ కల్పిస్తుంది.

గతంలో పీవీ నర్సింహారావు కేసులో జరిగిన విచారణను విశ్లేషించామని, ఆ తీర్పుతో తాము ఏకీభవించడం లేదని, ఆ తీర్పును కొట్టివేస్తున్నామని, ఎంపీలకు విచారణ విషయంలో ఇమ్యూనిటీ ఇవ్వడం లేదని, నర్సింహారావు కేసులో ఇచ్చిన తీర్పు వల్ల ప్రమాదం ఉందని ఇవాళ సుప్రీం బెంచ్ అభిప్రాయపడింది.ఆర్టికల్స్ 105(2), 194(2) ప్రకారం ఎంపీలు, ఎమ్మెల్యేలకు రక్షణ కల్పిస్తే , అప్పుడు అది యావత్ సభా వ్యవహారాలకు సంబంధం ఉన్నట్లు అవుతుందని కోర్టు తెలిపింది. పార్లమెంటరీ హక్కుల ద్వారా అవినీతిపరుల్ని రక్షించడం సరైన విధానం కాదు అని కోర్టు చెప్పింది. లంచం దేని గురించి ఇచ్చారన్నది కాదు, లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని కోర్టు తెలిపింది.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పూజలు నిర్వహించుకోవాలి

-ఈసుత్తైఘ బాల్ రంజాన్ సమావేశం

రాజన్న సిరిసిల్ల, మార్చి 4:(నేటినిజం ప్రతినిధి): సోమవారం ఈసుత్తైఘ బాల్ రంజాన్ సమావేశము ఆదివారం మైనార్టీ అధ్యక్షుడు అక్రమ్ నివాసం ఆవరణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సిరిసిల్ల జమాత్ ఇస్లామ్ హింద్ అధ్యక్షురాలు నఫీస్ ఫాతిమా హాజరయ్యారు. ఈ నెల 12 నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా రంజాన్ ప్రతి ముస్లిం సోదరుడు ఉపవాస దీక్షలు చేపట్టాలని, అలాగే రోజా జకాత్, నమాజ్ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్, జహీదా, అఫ్రీన్, ఆసియా, ఆఫ్ షిన్, 100 ముస్లిం మంది మహిళలు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ పీఎంపిల సమస్యల పరిష్కారానికి కృషి

-అసోసియేషన్ సబ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ

హైదరాబాద్ మార్చ్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ)తెలంగాణ ఆర్ఎంపీ పీఎంపి సంఘం మరియు ఫస్ట్ ఎయిడ్ హోం నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సబ్యులు ఆర్ఎంపీ పీఎంపి ల సమస్యలపై సచివాలయం లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసారు. ఆర్ఎంపీ పీఎంపి సమస్యలను వివరించారు .వాటిపై దానికి మంత్రి స్పందించారు. ఆర్ఎంపీ పీఎంపి కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో లో పెట్టడం జరిగింది కావున సంబంధిత మంత్రి గారితో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఆర్ఎంపీ పీఎంపి సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రాజు.

స్టేట్ కన్వనర్ పబ్బా చంద్ర శేకర్ , కూచన సమ్మయ్య, జనరల్ సెక్రెటరీ యోగిస్వర్ , ప్రవీణ్ సింగ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ విష్ణు , , పల్లేపాటి దామోదర్,వెంటేశం , అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వంద రోజుల్లోపు నాలుగు గ్యారంటీలు అమలు చేశాం-మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, మార్చి 4 :రాష్ట్రంలోని నిరుపేద ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి ఫలాలు అందే విధంగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిలు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కర్మన్ ఘాట్‌లోని శ్రీ హరియర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి శాలువతో సత్కరించారు.జగద్గురు శ్రీశ్రీ శ్రీ హంపి విరుపాక్ష విద్యారణ్య భారతి వారి అనుగ్రహంతో దేవాలయం అన్ని విధాలుగా అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. దేవాలయం అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు 100 రోజుల్లోపే నాలుగు గ్యారంటీలు అమలు చేసినట్లు తెలిపారు. మహిళలకు 500 రూపాయలకు సిలిండర్ నిరుపేదలకు 200 యూనిట్ల లోపు విద్యుత్తు ఫ్రీ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మంత్రి వెంట రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, చంపాపేట హస్తినాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, దెండి శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేదిరే యోగేశ్వర్ రెడ్డి, కొక్కొండ సూర్య ప్రకాష్ గుప్తా ,దేరంగుల కృష్ణ ,ప్రభాకర్ రెడ్డి , ప్రవీణ్ రెడ్డి, సుధీర్ రెడ్డి , గౌని అనసూయ గోపాల్ ముదిరాజ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు చైర్మన్ వంగా చంద్రారెడ్డి ,సద్ది సందీప్ రెడ్డి ,విజేశ్వర్ రెడ్డి, మిర్యాల అంజయ్య గుప్తా, కొక్కొండ సూర్య ప్రకాష్ గుప్తా, మల్లికార్జున్ గుప్తా ,బిక్షపతి గౌడ్, జగనే రమేష్ గుప్తా, జగిని శ్రీనివాస్ గుప్తా లంకెల రమేష్ రెడ్డి ,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవ శుభ పత్రికను ఆవిష్కరించిన మంత్రి..

శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయ ధ్వజస్తంభ మరియు శ్రీ రామలక్ష్మి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన 13వ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను శ్రీశ్రీశ్రీ జగద్గురు శ్రీ హంపి విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామివారి సమక్షంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించుకున్న సందర్భంగా దేవాలయం చైర్మన్ వంగ చంద్రారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, ధర్మకర్తలు సభ్య సందీప్ రెడ్డి, విజేశ్వర్ రెడ్డి, మిర్యాల అంజయ్య గుప్తా, కొక్కొండ సూర్య ప్రకాష్ గుప్తా, లంకెల రమేష్ రెడ్డి, జెగిని శ్రీనివాస్ గుప్తా, జగిని రమేష్ గుప్తా బిక్షపతి గౌడ్ , సుంకరి రమేష్ గౌడ్, కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి , యోగేశ్వర్ రెడ్డి ,శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి ,జెక్కిడి ప్రభాకర్ రెడ్డి ,మల్లికార్జున గుప్తా తదితరులు పాల్గొన్నారు.

5 స్టేషన్లతో పాతబస్తీకి మెట్రో రైలు.. మార్చి 7న పనులకు శ్రీకారం !

హైదరాబాద్, మార్చి 4:పాతబస్తీ వాసులు ఎదురుచూస్తున్న మెట్రో రైలు పనులకు తొలి అడుగు పడనుంది. పాతబస్తీ మెట్రో రైలు నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 7వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు నిర్మించనున్న ఈ మెట్రో మార్గంలో మొత్తం 5 స్టేషన్లు రానున్నాయి. మొత్తం 5.5 కిలోమీటర్ల మార్గంలో చేపట్టనున్న ఈ నిర్మాణానికి సుమారు రూ.2000 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా.

పాతబస్తీ మార్గంలో 5 మెట్రో స్టేషన్లు:

ఎంజీబీఎస్ నుంచి షిఫా జంక్షన్, పురానీ హవేలీ, ఇత్తెబార్ చౌక్, అలీజాకోట్ల, మీర్ మోమిన్ దర్గా, హరిబౌలి, శాలిబండ, షంషీర్‌గంజ్, అలియాబాద్ మీదుగా ఫలక్‌నుమా వరకు 5.5 కి.మీ. మేర మెట్రో మార్గం ఉంటుంది. ఈ మార్గంలో మొత్తం 5 మెట్రో స్టేషన్లు రాబోతున్నాయి.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 రూట్ మ్యాప్:

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసిన రాయదుర్గం ? విమానాశ్రయం మెట్రో మార్గం నిర్మాణ పనులను పెండింగ్‌లో పెట్టాలని అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో పలు దఫాలుగా చర్చల అనంతరం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూట్ మ్యాప్‌ను ఖరారు చేశారు. ఇందులో భాగంగా మొత్తం 70 కి.మీ. మేర కొత్త మెట్రో మార్గాన్ని నిర్మించేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మెట్రో విస్తరణ పనుల్లో భాగంగా జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు వరకు మెట్రో మార్గాన్ని పొడిగించనున్నారు. కొత్తగా మరో 4 కారిడార్లలో నిర్మాణం చేపట్టనున్నారు.

ప్రతిపాదిత మెట్రో మార్గాలు:

కారిడార్ 2: ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు (5.5 కి.మీ.)

కారిడార్ 2: ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు వరకు (1.5 కి.మీ.)

కారిడార్ 4: నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు (నాగోల్ ? ఎల్బీ నగర్ ? చాంద్రాయణగుట్ట ? మైలార్‌దేవ్‌పల్లి నుంచి విమానాశ్రయం వరకు) ? (29 కి.మీ.)

కారిడార్ 4: మైలార్‌దేవ్‌పల్లి నుంచి ప్రతిపాదిత హైకోర్టు (రాజేంద్రనగర్) వరకు (4 కి.మీ.)

కారిడార్ 5: రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ వరకు (రాయదుర్గం ? నానక్‌రామ్‌గూడ ? విప్రో జంక్షన్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు) (8 కి.మీ.)

కారిడార్ 6: మియాపూర్ నుంచి బీహెచ్ఈఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు (14 కి.మీ.)

కారిడార్ 7: ఎల్బీ నగర్ నుంచి వనస్థలిపురం మీదుగా హయత్ నగర్ వరకు (8 కి.మీ.)

వేములవాడ విద్యార్థి భరత్ కు గ్రాండ్ ఛాంపియన్షిప్ కప్ వరింపు

- మాస్టర్ మన్నాన్ కు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అభినందన

రాజన్న సిరిసిల్ల, మార్చి 4:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ లో ఓకినవా స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి 800 వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గ్రాండ్ ఛాంపియన్షిప్ కప్ అండర్ 14 విభాగంలో రాజన్న సిరిసిల్ల వేములవాడకు చెందిన భరత్ విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కొండ దేవయ్య, రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు ఇ. శ్రీనివాస్, కోశాధికారి సాయికుమార్, చైర్మన్ కె. వసంత్ కుమార్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ మన్నాన్, టోర్నమెంట్ రెఫ్రీ కమిషనర్ మొండయ్య, పాపయ్య, భరత్ కు ఛాంపియన్షిప్ కప్ ను అందజేసి, కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ అల్లే రమేష్, కరాటే మాస్టర్లు జగిత్యాల నరేష్, కరీంనగర్ సురభి అన్వేష్, వేములవాడకు చెందిన కూరగాయల శ్రీనివాస్, కనికరపు రాజశేఖర్, మానుపాటి .తిరుపతి, గంగుల కావ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీ కాంగ్రెస్‌లో టిక్కెట్ల ఆరాటం !

తిరుపతి, మార్చి 4 :రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఆశిస్తున్న నేతల సంఖ్య భారీగా పెరిగింది. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ స్థానాలకు 1150 దరఖాస్తులు రాగా 25 పార్లమెంటు స్థానాలకు 170 దరఖాస్తులు వచ్చాయి. గతంలో 2014, 2019 ఎన్నికల్లో ఉచితంగా దరఖాస్తు చేసుకోమన్న కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే నాయకులే కానరాలేదు. తాజాగా షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. ఈ వర్యాయం వేల రూపాయలు దరఖాస్తు మొత్తం కేటాయించినప్పటికీ వెలుగులా భారీ ఎత్తున దరఖాస్తులు వచ్చి చేరాయి. ఈనెల 29 చివరి గడువు తేదీగా నిర్ణయించి దరఖాస్తులు స్వీకరించారు.

ఈనెల 5,6 తేదీలలో టికెట్లు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో షర్మిలమ్మ ముఖాముఖి నిర్వహిస్తారు. తిరుపతి జిల్లా ఆశావాహులతో 6న మధ్యాహ్నం 2 .00 గంటల నుంచి -3.00 గంటలకు, చిత్తూరు జిల్లా దరఖాస్తుదారులతో మధ్యాహ్నం 4గంటల నుంచి -5 గంటల మధ్య పీసీసీ అధ్యక్షురాలు షర్మిల భేటీకానున్నారు. ఒక్కో అభ్యర్థితో ముఖాముఖి మాట్లాడాలి పార్టీని ప్రక్షాళన చేసి గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థులను బరిలోకి దించేందుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం.

అభ్యర్థుల ఫైనల్ జాబితాను కేంద్రానికి పంపి ఆయా స్థానాలను కేటాయించనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి పార్టీ అధిష్టానం నుంచి ముఖాముఖి నిర్వహించే తేదీ సమయాలను కేటాయిస్తూ సంక్షిప్త సమాచారం అందింది. ప్రధానంగా అభ్యర్థి స్థితి గతులు, అసెంబ్లీ నియోజకవర్గంపై అభ్యర్థి అవగాహన, ఆర్థిక పరిస్థితి? ఇత్యాధి ప్రశ్నలతో అభ్యర్థుల స్క్రీనింగ్ జరుగుతోందని, ఇటీవల జరిగిన ముఖాముఖీ భేటీల సమాచారం.

పార్టీ జవసత్వాల కోసం ..

రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ పూర్తిగా డీలా పడ్డ విషయం విధితమే. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ పార్టీ కారణం అన్న భావనతో ఏపీలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. చట్టసభల్లో అటు పార్లమెంటు ఇటు అసెంబ్లీలో ఒక్క సీటు అంటే ఒకటి కూడా ఏపీ నుంచి లేని పరిస్థితి ఏర్పడింది. 2014 ఎన్నికల్లో 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క స్థానం కూడా దక్కలేదు. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డిని పీసీసీ అధ్యక్షురాలుగా కేంద్ర నాయకత్వం నియమించింది.

షర్మిల రాకతో పార్టీలో జవసత్వాలు పుంజుకున్నాయనే చెప్పాలి. తన అన్న, వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఇటు టీడీపీ అధినేత చంద్రబాబుపై మరో వైపు బీజేపీ పై షర్మిల పదునైన విమర్శనాస్త్రాలను సంధిస్తూ పార్టీ క్యాడర్ లో జోష్ నింపుతున్నారు. 5 బ్రహ్మోస్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు భారీ బహిరంగ సభలను ఎన్నికల కోడ్ రాకముందే నిర్వహించాలని నిర్ణయించిన విషయం విద్యుతమే.

తొలి సభ అనంతపురంలో ప్రతి ఇంటికి ఐదువేల రూపాయలు గ్యారంటీ పేరుతో కొత్త పథకాన్ని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కర్మే ప్రకటించిన విషయం విధితమే. రెండవ సభ మార్చి ఒకటిన తిరుపతిలో నిర్వహించి కేంద్రంలో అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదాపై తొలి సంతకం చేస్తామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తో పాటు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రకటించిన విషయం విధితమే . మూడవ సభ గుంటూరులో నిర్వహించాలని నిర్ణయిస్తారు. ఈ సభలతో పార్టీ క్యాడర్లో జోష్ పెరిగింది.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి రాకతో చిత్తూరు జిల్లా పార్టీ శ్రేణుల్లో చిగురిస్తున్నాయి. దీంతో అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు భారీగా పోటీపడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి పార్లమెంటు టికెట్టు కోసం 11 మంది, చిత్తూరు పార్లమెంటుకు 12 మంది పోటీ పడుతూ దరఖాస్తులు చేసుకున్నారు. ఇక అసెంబ్లీ స్థానాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అత్యధికంగా గూడూరుకు 19, సూళ్లూరుపేటకు 19, పూతలపట్టుకు 14 , సత్యవేడుకు 13 దరఖాస్తులు వచ్చాయి.

తిరుపతి అసెంబ్లీకి 9 ,వెంకటగిరికి 5, శ్రీకాళహస్తికి 11 , చంద్రగిరికి 5,, చిత్తూరుకు 8, కుప్పంకు 8, పలమనేరు 5, గంగాధర్ నెల్లూరుకు 9, పుంగనూరు 3,నగిరి 3 దరఖాస్తులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం భారీగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు రావడంతో పాటు పార్టీకి నిధులు కూడా జమ కావటం విశేషం. అసెంబ్లీ స్థానానికి రూ.10,000లు పార్లమెంటు స్థానానికి రూ.25,000లు చొప్పున దరఖాస్తుకు ధరావత్తు నిర్ణయించారు.ఎస్సీ నియోజకవర్గాల్లో అసెంబ్లీకి రూ.5000లు, పార్లమెంటుకు రూ. 15000లు దరఖాస్తు మొత్తం నిర్ణయించారు. దరఖాస్తుల వెలువతో భారీ ఎత్తున కోట్ల రూపాయలు దరఖాస్తు నిధులు పార్టీకి వచ్చాయి.

కరాటే చాంపియన్ పోటీలలో సీఎస్కెఐ గోల్డ్ మెడల్

రాజన్న సిరిసిల్ల, మార్చి 4:(నేటినిజం ప్రతినిధి): ఈ నెల 3వ తేదీన వేములవాడ పట్టణంలోజరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ చాంపియన్ షిప్ కరాటే పోటీలలో సీస్కెఐ క్రీడాకారిని స్నేహ జ్యోతి గోల్డ్ మెడల్ సాధించినట్లు సీఎస్కెఐ ఇండియా చీఫ్ అండ్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షిహాన్ ఇ. శ్రీనివాస్ తెలిపారు. ఈ కరాటే పోటీలలో 18 వయస్సు విభాగములో స్నేహ జ్యోతి కటాలో గోల్డ్ మెడల్ సాధించినట్లుతెలిపారు. 33 జిల్లాల నుండి నుండి సుమారు 800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న క్రీడాకారిని స్నేహజ్యోతిని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యతో పాటు సీఎస్కెఐ చైర్మన్, బీఆరెన్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్, ఉపాధ్యక్షులు పెద్ది సందీప్ లు అభినందించారు.

శ్రీశైల మల్లన్నకు శ్రీవారి తరపున పట్టు వస్త్రాలు సమర్పణ

తిరుపతి, మార్చి 4 : శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల వేంకటేశ్వర స్వామి తరపున టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి సోమవారం సాయంత్రం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఈవోకు శ్రీశైలం ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి, ఈవో పెద్దిరాజు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం ఆలయ అధికారులు తీర్థ, ప్రసాదాలు అందించారు. శ్రీశైలంలో జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోం ది. ఈనెల ఒకటిన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 11వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ ఫార్‌పతేధార్ తులసీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు .

మైనర్ బాలికపై అత్యాచారం.. నిందితునికి 10 ఏళ్ళ జైలు శిక్ష

కరీంనగర్, మార్చి 4: మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటి అనే వ్యక్తికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎన్.ప్రేమలత సోమవారం తీర్పును ప్రకటించారు.

కేసు వివరాల ప్రకారం.. 2017 జూన్ 4న నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక కుటుంబ సభ్యులు కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోనరావుపేట పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఎనుగందుల వెంకట్‌ను రిమాండ్‌కు పంపగా అప్పటి విచారణ అధికారి రమేష్ నాయక్, విజయ్‌కుమార్‌లపై సీఐ కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు.

అప్పటి, ప్రస్తుత సిఎంఎస్ ఎస్ఐ లు 16 మంది సాక్షాలను కోర్టులో ప్రవేశపెట్టగా.. స్పెషల్ పీపీ పెంట శ్రీనివాస్ కేసును వాదించారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన కోర్టు న్యాయమూర్తి ఎన్.ప్రేమలత.. నేరం రుజువు కావడంతో నిందితునికి 10 సంవత్సరాల కఠిన కారగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమాన విధించినట్లు కొనరావుపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

మార్చిలోనే మాడు పగిలేలా.. 40కి చేరువలో ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, మార్చి 4 :నగరంలో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి నెల మొదటివారంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. 40కి చేరువలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని, అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నది. ఆదివారం సిటీలో మధ్యాహ్నం వేళ..జనసంచారం లేక బోసిపోయిన రోడ్డును చిత్రంలో చూడొచ్చు.

ఆహ్వానము
జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్
GVR CULTURAL FOUNDATION
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
నవరత్న మహిళా పురస్కారాల ప్రదానోత్సవం
ముఖ్య అతిథి :
శ్రీ పి. విజయబాబు
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం,
ఆంధ్ర ప్రదేశ్ భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ.
సభాధ్యక్షులు
లయన్ డా॥ చిల్లా రాజశేఖర్ రెడ్డి
పారిశ్రామికవేత్త
సభాప్రారంభం
శ్రీ జమలాపురం రాధాకృష్ణ
లఘుచిత్ర నిర్మాత
సంగీత కళాకారుల సత్కారం
డా॥ టి. విజయభాస్కరరెడ్డి
న్యాయవాది, ప్రొఫెసర్ (న్యాయశాస్త్రం)
పురస్కార స్వీకర్తల స్వాగత సత్కారం
శ్రీమతి రామరాజు లక్ష్మీశ్రీనివాస్
డా॥ సి. నారాయణరెడ్డి
సుప్రసిద్ధ కంఠ స్వీకర్త, ప్రముఖ వీణా విద్వాంసురాలు, గుంటూరు
అతిథుల సత్కారం
డా॥ లయన్ ఎస్. రామచంద్ర రావు
చైర్మన్, ఎస్. ఆర్. ఆర్. చారిటబుల్ ఫౌండేషన్
గౌరవ అతిథి
డా॥ ఎల్. జయంతిరెడ్డి
చైర్మన్, జి.జి. హాస్పిటల్
జ్యోతి ప్రకాశనం
శ్రీమతి కె. విజయలక్ష్మి
పారిశ్రామికవేత్త
ఆత్మీయ అతిథి
డా॥ కె. వీరభోగ వసంతరాయులు
కళాపోషకులు
తేది : 11-03-2024, సోమవారం, సా॥ 5.30 గం॥లకు
శ్రీత్యాగరాయ గానసభ (ప్రధానమందిరం), చిక్కడపల్లి, హైదరాబాద్.
గుదిబండి వెంకటరెడ్డి
చైర్మన్ - 9849882783
లయన్ వి.వి.రాఘవ రెడ్డి
ప్రధాన కార్యదర్శి - 9866332738

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.